Volume V - Issue X
October 2022

UESI

# విద్యార్థి తెలంగాణ వెలుగు




## డిజిటల్ యుగంలో భక్తి జీవితం సాధ్యమేనా?

## సంపాదకీయం

# ప్రీతికరమైన భక్తి

భావన ఒక వీడియో గేమ్‌కు బానిసై "ఇప్పుడు నేను రోజుకు ఎనిమిది గంటలు గేమ్స్ ఆడుతూ ఉంటాను. అదొక పెద్ద సమస్యలా తయారైంది" అని ఆమె అంటుంది. ఆదర్శ్ ఫోను, ఇంటర్నెట్ లేకుండా ఏడు రోజులు ఉండాలనుకున్నాడు. కానీ 40 గంటలే ఉండగలిగాడు. భావన, ఆదర్శ్‌లు ఇద్దరూ చిన్నవాళ్లేం కాదు. భావనకి 35 సంవత్సరాలు, ఇద్దరు పిల్లల తల్లి. ఆదర్శ్‌కు 42 సంవత్సరాలు. ఫోన్స్, ట్యాబ్స్, కంప్యూటర్స్ వాడనివారులేరు. ఒకప్పటికంటే ఇప్పుడు ఉద్యోగానికి, వినోదానికి, స్నేహితులతో, బంధువులతో మాట్లాడడానికి అవి బాగా ఉపయోగపడుతున్నాయి. కానీ భావన, ఆదర్శ్‌లా చాలామంది వీటిని అతిగా వాడుతున్నారు. 20 ఏళ్ళ కుమార్ కూడా అంతే. "నాదొక వింత పరిస్థితి. చెప్పాలంటే కొంచెం సిగ్గుగానే ఉంది కానీ నా ఫోనే నా బెస్ట్ ఫ్రెండ్. అదెప్పుడూ నా పక్కనే ఉండేలా చూసుకుంటా. నెట్‌వర్క్ లేని ప్రాంతంలో ఉంటే నాకు పిచ్చెక్కిపోతుంది. అరగంట అయ్యిందా అంతే! ఏ మెసేజ్ వచ్చిందా అని చూసుకుంటూ ఉంటా" అని అంటాడు. వీళ్ళంతా దేవుని ఎరిగిన వారే.

డిజిటల్ యుగం జీవితాలనే కాదు, భక్తి జీవితాన్ని కూడా అనేక విధాలుగా మార్చింది. భక్తి జీవితాన్ని పెంపొందించుకోవడానికి పుస్తకాలు, కరపత్రాలు చదవడం, మీటింగ్‌లకు హాజరు కావడం భౌతికంగా జరుగుతున్నప్పటికీ, డిజిటల్ యుగం ఆన్‌లైన్ బ్లాగులు, వెబ్‌సైట్‌లు మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఆధ్యాత్మిక సమాచారాన్ని తెలుసుకోవడాన్ని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా మంది వ్యక్తులు తమ ప్రార్థన అభ్యర్థనలు, బైబిల్ అధ్యయనం, ఇతర ఆధ్యాత్మిక అంశాల కొరకు, జూమ్‌లో ప్రోగ్రామ్స్‌కు హాజరవ్వడానికి, మీటింగ్స్‌లో బైబిల్ చదవడానికి డిజిటల్ యాప్స్‌ను ఉపయోగిస్తున్నారు. కొంతమంది తమ వ్యక్తిగత అధ్యయనానికి అనుబంధంగా పాడ్‌క్యాస్ట్‌లు, వీడియోల వంటి ఆన్‌లైన్ వనరులను వాడుతున్నారు. మొత్తంమీద, డిజిటల్ యుగం ఆధ్యాత్మికతను పెంచే సమాచారాన్ని సులభంగా అందించడమే కాకుండా భక్తి జీవితాన్ని మెరుగుపరచుకోవడానికి సానుకూల ప్రభావాన్ని చూపిస్తుంది.

నాణేనికి రెండువైపులు ఉన్నట్లు, డిజిటల్ యుగం మరోవైపు ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. అవసరానికి మించి సమావేశాలలో, మీటింగ్‌లలో బ్రౌజ్ చేయడం, ఇమెయిల్స్‌ను చూడడం, సోషల్ మీడియాలో చాట్ చేయడం చేస్తూ దేవుని సన్నిధిని అనుభవించలేకపోతున్నాం. ఆరాధికులంగా మనం చేరివచ్చిన ఉద్దేశం నేరవేరక పోగా ఇశ్రాయేలీయులు నిజదేవుని ఆరాధనను ఎత్తైన ప్రదేశాలలో, చెట్ల క్రింద చేసే అన్య ఆచారాలకు పరస్పరం మార్చుకున్న విధంగా యాప్‌లను ఉపయోగించడం ద్వారా నిరంతర ప్రలోభాలకు, శోధనలకు గురవుతున్నారు (2 రాజు 17:9-12). ఎందుకంటే "ఐగాడ్స్ (గూగుల్, ఫేస్ బుక్, అమెజాన్, యూట్యూబ్, ట్విట్టర్)" సత్యారాధన నుండి దృష్టి మళ్ళిస్తున్నాయి. అందుకే ప్రలోభాలకు లొంగకుండా హద్దులు నిర్ణయించుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా జనవరి 2022 నాటికి ఫేస్‌బుక్‌కు 2.9 బిలియన్‌లు, యూట్యూబ్‌కు 2.5 బిలియన్‌లు, వాట్సాప్‌కు 2 బిలియన్‌లు, ఇన్‌స్టాగ్రామ్‌కు 1.4 బిలియన్‌ల మంది వినియోగదారులు ఉన్నారు. డిజిటల్ టెక్నాలజీ పెరిగిన తరువాత, టైమ్ పాస్ కోసం, మెసేజ్‌ల కోసం, ఇతర అప్‌డేట్స్ కోసం ఎంత సమయాన్ని వెచ్చిస్తున్నారో గుర్తించలేనంతగా కొంతమంది ఫోన్లు, కంప్యూటర్లకు అతుక్కుపోతున్నారు. మన సమయం, సంపద, సంతోషం దేనికోసం ఖర్చుపెడుతున్నామో అదే మన దేవుడు. రోజులో ఐదు నిమిషాలో, పదినిమిషాల్లో దేవునికిచ్చి గంటలుతరబడి స్మార్ట్‌ఫోన్‌కు, సోషల్ మీడియాకు ఇస్తున్నామంటే 'స్మార్ట్‌ఫోనే మన దేవుడు, సోషల్ మీడియానే మన ఆరాధ్య దైవం' కాదా? వ్యర్థమైన అలవాట్లను నిరోధించకపోతే అవి త్వరలోనే అవసరాలుగా మారతాయని అంటాడు సెయింట్ అగస్టీన్. చివరకు అవి వ్యసనంగా మారి ఆరోగ్యాన్ని కూడా పాడుచేస్తాయి. గనుక పరిశుద్ధ గ్రంథానికి, పరిశుద్ధ దేవునికి అప్పగించుకోవాల్సిన జీవితాన్ని ఫోన్స్‌కు, సోషల్ మీడియాకు అప్పగించుకోవద్దు.

నిజమైన భక్తి జీవితానికి చక్కటి ఉదాహరణ రాజైన దావీదు. ఒక రాజుగా దావీదుకు అనేక బాధ్యతలున్నప్పటికీ, చనిపోయేవరకు ప్రీతికరమైన భక్తి జీవితాన్ని గడిపాడు. ఇతర పనుల్లో నిమగ్నమైనప్పుడు కూడా ప్రతిరోజూ దేవుని ఆరాధించడానికి, స్తుతించడానికి సమయం కేటాయించాడు (కీర్తన 63:1-2). అంతేకాకుండా, పాపం చేసినప్పుడు దేవుడు క్షమించేవాడని ఎరిగి తన తప్పులను ఆయన నుండి దాచుకోవడానికి ప్రయత్నించలేదు. అది కూడా తనను దేవునికి మరింత సన్నిహితంగా ఉండేందుకు సహాయం చేసింది. ఫలితంగా దేవుని హృదయానుసారుడుగా పేరు పొందాడు.

ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆధ్యాత్మిక విషయాలకై ఎక్కువ సమయాన్ని సమాచారం సేకరించడానికి ఉపయోగించినంత మాత్రాన భక్తి జీవితం మెరుగవ్వదు. కానీ దావీదు లాగా ఆచరణాత్మకమైన జీవితాన్ని జీవిస్తూ, ఆఫ్‌లైన్‌లోనైనా, ఆన్‌లైన్‌లోనైనా నేర్చుకొన్న వాటి నుండి జీవితాన్ని సరిచేసుకొంటూ ఉంటేనే ఈ డిజిటల్ యుగంలో కూడా మన ఉనికికి ఆధారమైన దేవునితో సన్నిహిత సంబంధం కలిగి ఆయనకు హృదయానుసారులంగా ఉండగలం.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue X, Oct 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| Devotional Life in Digital Age | 4 |
| విద్యార్థి చొరవ | 7 |
| జోహన్నెస్ గుటెన్‌బర్గ్ | 12 |
| విద్యార్థి డాట్ కామ్ | 16 |
| Book Review | 18 |
| వివాహము – పూర్వ సలహాలు | 20 |
| బయటకు రా! | 32 |

**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad

**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

### UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

### VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
Note:This account is only for VV & Literature purchases

Theme for
Nov'22 - Thanksgiving

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## QUOTE

We're living in the 'information age,' but we certainly aren't living in the 'age of wisdom.' Many people who are wizards with their computers seem to be amateurs when it comes to making a success out of their lives. Computers can store data and obey signals, but they can't give us the ability to use that knowledge wisely. What's needed today is wisdom.

- Warren W. Wiersbe


## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సంllరాలు)**
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సంllరాలు)**
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-

COVER STORY



# DEVOTIONAL LIFE IN DIGITAL AGE

In our fast-paced, digital world, it's easy to get caught up in the hustle and bustle of everyday life and forget to take time for ourselves. Our hectic schedules can leave us feeling frazzled, anxious, and stressed, which can impact our ability to connect with our spiritual side. When we don't make time for reflection and contemplation, we miss out on an important part of our lives. Without a devotional practice, we can become disconnected from God and lose sight of what's truly important.

The digital age has caused many distractions for Christians and it has become increasingly difficult to know how to go about our devotional life. The digital distractions have impacted the focus and attention of those who were once attentive towards the scriptures.

When you take into account the many other things that Christians are now doing in addition to reading the Bible, it becomes very difficult to devote time and attention to God. From watching YouTube videos and browsing social media websites to reading blogs, it can be a challenge to find time for God when there are so many other interesting things competing for our attention. If we're not careful, we can end up spending more time staring at screens than maintaining healthy devotional life in the digital age. Yet devoting time to God is important. It fills us with joy and peace, gives us wisdom and understanding, builds our faith and trust in the Lord, and helps us follow His will for our lives. Let's see how Daniel, Paul and Jesus maintained their devotional life.

## Daniel's devotional life

The ancient Israelites had a rich and varied devotional life. One way they maintained their devotional life was through prayer. Prayer was a major part of the Israelites' spiritual practice, and they prayed for a variety of things, including thanksgiving, healing, protection, and guidance. Another way the Israelites maintained their devotional life was through worship. Worship was an important part of their daily lives, and they would often gather together to sing songs, play instruments, and offer sacrifices to their God. Lastly, the Israelites maintained their

devotional life through fasting. Fasting was a way for them to show their devotion to God by voluntarily refusing food and drink, often for long periods of time.

When Daniel and his friends were taken captive by the Babylonians and brought to live in the king's palace, they were given new names and taught the Babylonian language and literature. But Daniel remained true to his God. He continued to pray three times a day, even though it was against the king's decree.

When the king learned of Daniel's disobedience, he had him thrown into a den of lions. But God protected Daniel, and he was unharmed. The king was so impressed with Daniel's faith that he made a decree that everyone in his kingdom should worship the God of Daniel. Even in a foreign land, with all its temptations and dangers, Daniel remained faithful to God in sophisticated Babylonian culture. We can learn from his example to keep our own devotional life strong, no matter what culture we find ourselves in.

## Paul's devotional life

Paul was a man who was constantly on the move, whether it was travelling to spread the gospel or being persecuted for his beliefs. Despite all the upheaval in his life, he maintained a deep and abiding faith that sustained him through all his trials. He served in prison but was encouraged to "rejoice in the Lord always" (1 Thes 5:18). He worked hard to spread the gospel and strengthen many people's devotional lives.

God enabled him to make time each day for prayer and reflection, even when he was busy with other tasks. That allowed him to maintain his devotional life in the face of harsh persecution. Just as Paul maintained his devotional life despite wide travels, intellectual interactions and constant persecution.

Even in our modern digital world, we can take inspiration from Paul's example and maintain our own devotional lives despite the constant barrage of distractions. If we want to make sure that our devotional life will stand the test of time, then it is crucial for us to carve out time each day for prayer and reflection. From the day we are born, many forces conspire to take our attention away from God. Our devotional life will endure even if we never gain wealth or acquire great popularity, but it will not endure if we never find time to pray and reflect on our relationship with God.

## Jesus' life

The priority of devotional life in Jesus' life is evident when we consider His daily schedule. Jesus rose early, while it was still dark, to spend time alone with the Father. (Mk1:35). This was His priority each day, and it set the tone for the rest of His day. We see the importance of devotional life in Jesus' ministry as well. When faced with a choice between healing the sick and spending time in prayer, Jesus always chose prayer. In fact, He often withdrew from the crowds to be alone with God.

And finally, we see the priority of devotional life in Jesus' death. As He hung on the cross, His final words were a prayer to the Father. Again, we see that even in the midst of great suffering, Jesus' first priority was His relationship with God. When we consider the life of Jesus, it is clear that devotional life must be a priority for us as well. If it was important to Him, how much more should it be for us? Let us make time each day to meet with God and grow in our relationship with him.

## Digital resources to enhance our devotional lives

Digital technology can help you grow your faith by providing you with easy access to religious and spiritual resources. You can use your computer, smartphone, or tablet to read the Bible, listen to audio recordings, or watch faith-based videos. There are also many websites and apps that offer daily devotionals and other spiritual guidance.

**a) Meditating on Scripture -** The Bible is a great source of wisdom and guidance, and meditating on its teachings can help you grow in your faith. Technology can help you access scriptures and meditate on them more easily. There are many apps and websites that offer scripture reading plans and devotionals to help you grow in your faith. Take some time each day to read a few verses and reflect on their meaning.

> **Don't let technology take away your quality time with God. Instead, use it to supplement your spiritual growth.**

The Bible is available in video format from many different sources. You can watch it online. This is a great way to visualize the stories of the Bible and get a deeper understanding of God's Word.

**b) Listening to Christian Audio and Podcasts -** There are many great Christian audio programs, music and podcasts available online. You can listen to them while you commute, work out, or do chores around the house. They are a great way to learn more about your faith and be encouraged in your walk with God.

**c) Reading Devotional Books -** Many devotional books are now available in digital format. You can read them on your computer, tablet, or smartphone. This makes it easy to take them with you wherever you go and read them at your convenience.

**d) Putting social media to Use -** Social media can be used as a tool to share your faith with others. You can post inspirational quotes, links to articles or blog posts, or even start a discussion about faith-related topics. Be sure to use social media wisely. You can also use social media to find events conducted through zoom or resources near you that can help deepen your understanding of the devotional life.

**e) Using Mobile Apps -** When it comes to our walk with Christ, we need all the help we can get! A mobile app is a great tool that can help us grow in our faith by providing access to Bible verses, devotionals, prayers, and more. There are many different Christian mobile apps available, so take some time to explore and find one that meets your needs.

## Conclusion

We need to budget our time wisely. We should set priorities based on what's essential so that we don't get distracted by lesser important things. Our relationship with God must be at the top of the list because it will affect every other area of life. Don't let technology take away your quality time with God. Instead, use it to supplement your spiritual growth. When we devote ourselves to Christ, we are devoting our lives to living according to His word and will. This means that our entire lives should be characterized by a pursuit of holiness. And while digital technology can be used for good or evil, it can also be used as a tool to help us grow in our faith and devotion to Christ.

**John Bhushanam,** Managing Editor



పాలసీ

# విద్యార్థి చొరవ

యుఇయస్ఐ అనేది విద్యార్థి ఉద్యమం, దీనిలో విద్యార్థులే కేంద్రం. యుఇయస్ఐ సువార్త ప్రకటించడం, శిష్యులనుగా చేయడం, విశ్వాస విద్యార్థులను నాయకులుగా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నందున, విద్యార్థులు తమ కార్యకలాపాలకు చొరవ మరియు బాధ్యత వహించేలా ప్రోత్సహించడంలోనే దాని బలం మరియు ప్రత్యేకత ఉంది.

### నిర్వచనం

విద్యార్థి చొరవ అంటే విద్యార్థులు పరిచర్యను స్వంతం చేసుకోవడం, బాధ్యత వహించడంతో పాటు ఉద్యమం యొక్క దర్శనాన్ని, లక్ష్యాలను నెరవేర్చేది ప్రధానంగా విద్యార్థులే.

### సందర్భం మరియు నేపథ్యం

యుఇయస్ఐ అనేది ఒక విద్యార్థుల కోసం ఏర్పడిన ఉద్యమం. దీనిలో విశ్వాస విద్యార్థులు (ఇయు సభ్యులు), గ్రాడ్యుయేట్లు (ప్రస్తుత వాలంటీర్లుగా ఉన్న పూర్వ ఇయు సభ్యులు లేక ఇజియఫ్ సభ్యులు అని కూడా పిలువబడతారు), స్టాఫ్ (ఆర్గనైజేషన్‌లో ప్రస్తుత ఉద్యోగులుగా ఉన్న పూర్వ ఇయు సభ్యులు) ఉద్యమం యొక్క దర్శనం, లక్ష్యాల నెరవేర్పు కొరకు కలిసి పనిచేస్తారు.

### విద్యార్థుల చొరవకు యుఇయస్ఐ ఎందుకు కట్టుబడి ఉంది?

#### బైబిల్ ఆధారంగా

పాత నిబంధనలో ఒక ప్రవచనం, “నీ కుమారులు, కుమార్తెలు నా సందేశాన్ని ప్రకటిస్తారు; మీ యువకులు కలలను చూస్తారు...” అని చెబుతుంది (అపొ.కార్య 2:17). ఈ ప్రవచనం ఆధారంగా యౌవనస్థులకు సువార్తను వ్యాప్తి చేయడానికి ఆజ్ఞను, అధికారాన్ని ఇవ్వడమే కాక, సువార్త ఇతరులకు చెందినట్లే వారికి చెందినదని కూడా చూపిస్తుంది. ఇది వారు తీవ్రంగా పరిగణించాల్సిన బాధ్యతే కాకుండా వారు గర్వించదగిన విషయం కూడా.

పౌలు తిమోతికి శిక్షణనివ్వడం, ఆ తర్వాత తనకు సంఘాల బాధ్యత అప్పగించడం విద్యార్థి చొరవ ప్రాముఖ్యతకు మరోక ఉదాహరణ. విద్యార్థులుగా మనల్ని ఎవరూ చిన్నచూపు చూడనివ్వకూడదు (1 తిమో 4:12). విద్యార్థులు బాధ్యతలు స్వీకరించి ప్రపంచంలో మార్పు తెచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు.

#### ఆచరణాత్మక కారణాల కోసం

- విశ్వాస విద్యార్థులు పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడి శక్తివంతం చేయబడతారని మరియు ప్రభువైన యేసుక్రీస్తు కోసం వారి తరంలోని ఇతర విద్యార్థులను చేరుకోవడానికి ఉత్తమంగా సన్నద్ధం చేయబడతారని యుఇయస్ఐ విశ్వసిస్తుంది.
- విద్యార్థులకు సువార్తను తెలియజేయడానికి వారధిగా మారే ప్రస్తుత తత్వాలు, దృక్పథాల గురించి విద్యార్థులకు బాగా అవగాహన ఉంటుంది.
- విద్యార్థులు తాము ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ల గురించి అవగాహన కలిగియుంటారు.

♦ విద్యార్థులు తోటి విద్యార్థులకు అందుబాటులో ఉంటారు.

♦ విశ్వాసులైన విద్యార్థులకు దేవుడు అందుబాటులో ఉంచిన శక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలు, ఆధ్యాత్మిక వరాలు ఎంతో ఉన్నాయని మనం నమ్ముతున్నాం. వాటిని వారు ఆయన రాజ్య సంకల్పాల కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

♦ మన ప్రభువైన క్రీస్తు, విశ్వాసులైన విద్యార్థులు తనకు సాక్షులుగా ఉండాలని కోరుకుంటున్నాడని మనం నమ్ముతున్నాం. ఆజ్ఞ అవకాశాలకు సంబంధించినది కాదు గానీ అందరూ సాక్షులుగా ఉండాలనేదే దేవుని దివ్య సంకల్పం.

♦ విద్యార్థులు పెద్దల కంటే సమయం మరియు ప్రదేశానికి అనుగుణంగా ఉండగలరు.

♦ విద్యార్థులు సువార్తను పంచుకోవడంలో, ప్రత్యేకించి మన దేశంలో మారుతున్న పరిస్థితులకు, ఫ్రెండ్‌షిప్ ఇవాంజలిజం అత్యంత ప్రభావవంతమైన, ఆచరణాత్మకమైన విధానం.

### అంతిమ లక్ష్యం

విద్యార్థి చొరవ అనేది ఈ దేశం కోసం బైబిలు విలువలను కలిగి ఉండే భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దడానికి యుఇఎస్ఐకి వీలు కల్పిస్తుంది. ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థులు ఆధ్యాత్మికంగా, అనేక రంగాలలో అభివృద్ధి చెందుతూ పరిణతి చెందడానికి సహాయపడుతుంది. ఇది ఇయులో వారు బాధ్యతలను తీసుకోవడం, నిర్ణయాలు చేయడానికి మేలు చేయడమే కాకుండా, వారు దేవుడు కోరుకునే వ్యక్తిగా మారడానికి దోహద పడుతుంది.

### యుఇయస్ఐ విషయంలో విద్యార్థుల చొరవ అంటే ఏమిటి?

విద్యార్థులు చొరవ తీసుకుంటే సౌవార్తీకరణ, తోటి విద్యార్థులతో సహవాసం చేయడం, నాయకత్వ లక్షణాలు, మిషన్స్ మొదలగు వాటి పట్ల అవగాహన యుఇయస్ఐలో మెరుగవుతాయి.

### స్టూడెంట్ ఇవాంజలిజం

♦ ప్రభువైన యేసుక్రీస్తు శిష్యులుగా మీ పిలుపును గుర్తించి, పరిశుద్ధాత్మ నడిపింపుతో మన ప్రభువు దగ్గరకు ఇతర విద్యార్థులను నడిపించే బాధ్యతను స్వీకరించడం.

♦ మ్యూజిక్, ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లతో వివిధ క్యాంపస్‌లు, విద్యార్థులు ఉండే ప్రాంతాలలో ఇవాంజలిస్టిక్ బైబిలు స్టడీస్, రిట్రీట్స్, క్యాంపులను నిర్వహించడం.

### భావసారూప్యత కలిగిన తోటి విద్యార్థులతో సహవాసం

♦ సారూప్యత గల విద్యార్థులతో ఇయు సెల్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రాథమికంగా క్యాంపస్‌లో, విద్యార్థులు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో కూడా సాక్ష్యమిచ్చే పయనీరింగ్ గుంపులను ఏర్పాటు చేయడం.

♦ ఇయు ఏర్పాటు చేసే బైబిలు స్టడీస్, ప్రార్థనల సమావేశాలలో పాల్గొనడం.

♦ ఇయు మీటింగ్స్‌తో పాటు క్యాంపులు, రిట్రీట్‌లు నిర్వహించడం.

♦ మీ సీనియర్ స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ జీవితాల మరియు అనుభవాల నుండి నేర్చుకోవాలని ఆశించడం.

♦ ఇయు సెల్స్ పనితీరులో స్వయంప్రతిపత్తి కలిగి ఉన్నప్పటికీ, అవగాహన మరియు ఏకత కోసం ఇయు సభ్యులు స్టేట్/నేషనల్ విస్తృత పరిచర్యలో పాల్గొనడం చాలా ముఖ్యం.

### క్యాంపస్ లో సాక్ష్యాన్ని లేవనెత్తడం

♦ క్యాంపస్/హాస్టల్‌లో బైబిల్ విలువలను కలిగి జీవించడం

♦ క్యాంపస్ అధికారులతో చక్కటి కమ్యూనికేషన్, సత్సంబంధాలు కలిగియుండడం.

♦ కళాశాల మ్యాగజైన్‌లు, వెబ్‌సైట్‌ల్లో బైబిల్ విలువలు, దృక్పథాలను తెలిపే ఆర్టికల్స్ రాయడం.

### మిషన్స్ (ప్రపంచ సౌవార్తీకరణ)

♦ సువార్తను పంచుకోవడం, ప్రకటించడం వంటి వివిధ మార్గాల గురించి చర్చించడానికి మిషనరీలను, మిషన్స్‌కు సంబంధించిన సంస్థలను ఆహ్వానించడం.

♦ వివిధ మిషన్ ఫీల్డ్ ట్రిప్పులను నిర్వహించడం.

♦ స్వల్పకాలిక మిషనరీ కార్యకలాపాల్లో వివిధ పాత్రలు పోషించడానికి కట్టుబడి ఉండడం.

### నాయకత్వం

♦ గతాన్ని మూల్యాంకనం చేయడం, వర్తమానంపై

> వ్యక్తిగత సౌవార్తీకరణ, బైబిలు స్టడీస్, మీటింగ్స్‌ను ప్రాథమికంగా విద్యార్థులచే ప్రారంభించబడి, నిర్వహించబడాలి.

దృష్టి సారించడం మరియు భవిష్యత్తు కొరకు లక్ష్యాలను ఏర్పరచుకోవడానికి ప్రణాళిక చేయడం.

- ఇయులు తమ కార్యక్రమాలను ప్లాన్ చేసుకోవడానికి చొరవ చూపించడం.
- ఇయు సెల్స్, ఐసిఇయుకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం.
- కమిటీ/కోర్ గ్రూపు మీటింగ్‌లు నిర్వహించడం
- ఇజియఫ్‌తో సంప్రదించి సీనియర్ ఎడ్వైజర్‌లను ఎంచుకోవడం
- రాష్ట్ర, జాతీయ కమిటీలలో ప్రాతినిధ్యానికి సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం.
- యుఇయస్ఐ సిద్ధాంతాలు, విధానాల గురించి అవగాహన కల్పించడం.

### సపోర్టింగ్ రిసోర్సెస్

- తగిన ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడం.
- సాహిత్య పరిచర్యను అభివృద్ధి చేయడం.
- స్థానిక సంఘాలతో ఉత్తరప్రత్యుత్తరాలు, సంబంధాలు కలిగియుండడం.
- పరిచర్యలో స్టాఫ్, గ్రాడ్యుయేట్స్, స్పీకర్స్ నుండి సహాయాన్ని తీసుకోవడం.
- ఇయు, యుఇయస్ఐ ఆర్థిక అవసరాలలో భాగస్వామ్యం కావడం.

### 'విద్యార్థి చొరవ' అంటే ఏది కాదు?

- విద్యార్థి చొరవ అంటే స్థానిక ఇయులో ఆత్మ వరాలను తగినంత పరిమాణంలో మరియు నాణ్యతలో కలిగి ఉందని కాదు.
  అందువల్ల, అవసరమైన చోట గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ వర్కర్స్, ఇతర దేవుని సేవకుల సహాయం, సహకారం తీసుకోవాలి
- ఇయు (దాని సభ్యులు) ప్రకటన, బోధన, శిక్షణ, సౌవార్తీకరణకు సంబంధించిన అన్ని వరాలు, సామర్థ్యం, అనుభవం కలిగి ఉందని కాదు.
  వ్యక్తిగత సౌవార్తీకరణ, బైబిలు స్టడీస్, మీటింగ్స్‌ను ప్రాథమికంగా విద్యార్థులచే ప్రారంభించబడి, నిర్వహించబడాలి.
  క్యాంపస్‌లో సువార్త (ప్రత్యేక లెక్చర్స్, గాస్పల్ టాక్స్)ను బహిరంగంగా ప్రకటించడానికి, ప్రతిభావంతులైన వ్యక్తులను పిలిచే విషయంలో సీనియర్ల సహాయాన్ని, సలహాను తీసుకోవడం మంచిది.
- విద్యార్థుల చొరవ అంటే, ప్రతిభావంతులైన దైవజనులు అధికారికంతో బోధించే బైబిలు ఎక్స్‌పోజిషన్స్‌ను నిర్లక్ష్యం చేసి విద్యార్థి నేతృత్వంలో జరిగే బైబిలు స్టడీస్‌కు అధిక ప్రాధాన్యమివ్వడం కాదు.
- విద్యార్థుల చొరవ అంటే సీనియర్లతో విభేదించిన చోట కూడా దానిని ప్రేమ, గౌరవం కూడిన దృక్పథంతో వ్యక్తీకరించాలే కాని విద్యార్థులకే 'అన్నీ తెలుసు' అన్న వైఖరిని కలిగి ఉండటం కాదు.

### విద్యార్థుల చొరవకు సాధారణ అవరోధాలు

పైన పేర్కొన్న అన్ని ప్రయత్నాలు ఉన్నప్పటికీ, కొన్ని ఇయులలో విద్యార్థి చొరవ ఎందుకు తక్కువగా ఉంది?

1. ఈ విధానం పట్ల మరియు నాన్-ఇయు సభ్యులకు (గ్రాడ్యుయేట్స్, సీనియర్ అడ్వైజర్స్, సాఫ్ట్, స్థానిక ఇజియఫ్ కమిటీ) సరైన అవగాహన మరియు అన్వయింపు లేకపోవడం. అలాంటప్పుడు, విద్యార్థులు కొన్నిసార్లు గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ వర్కర్లు మాత్రమే యుఇయస్ఐ నాయకులని తప్పుగా భావించి, వారు వెనక్కి తగ్గుతారు. ఫలితంగా, పరిచర్యను స్వంతం చేసుకోరు.

#### పరిష్కారం:

అన్ని ఇయులు, ఇజియఫ్‌లలో విద్యార్థి చొరవ విధానాన్ని, దానిలోని అంతర్ విధానాలను బోధించాలి. ఇయు/ఇజియఫ్ సభ్యులు, స్టాఫ్ అందరికి కూడా యుఇయస్ఐలోని తాము

పోషించవలసిన పాత్రల గురించి స్పష్టత ఉండేలా ప్రోత్సహించండి.

2. ఇయు విద్యార్థులకు దేవునితో సరైన సంబంధం ఉండకపోవచ్చు లేక పూర్తిగా నిబద్ధతతో ఉండకపోవచ్చు. కాబట్టి, ఇది ప్రభువులో నుండి తొలిగిపోయి ఇయులో హృదయపూర్వకంగా పాల్గొనకుండా వారిని అడ్డుకుంటుంది.

**పరిష్కారం:**

మిగిలిన ఇయు విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు లేదా స్టాఫ్ వారికి ఒకరిపై ఒకరు మెంటార్‌గా ఉంటూ, దేవునితో సరైన సంబంధంలోనికి రావడానికి, హృదయపూర్వకంగా పరచర్యలో పాల్గొనేందుకు వారికి సహాయం చేయాలి.

3. కొన్నిసార్లు ఇయు విద్యార్థులు తమ చదువులో చాలా బలహీనంగా ఉంటారు. ఇది కూడా వారికి ఆటంకం కలిగించవచ్చు.

**పరిష్కారం:**

ఇయు విద్యార్థులు కష్టపడి పనిచేయడానికి, చదువులను, పరిచర్యను బ్యాలెన్స్ చేసుకోవడానికి ప్రోత్సహించాలి.

4. కొన్ని చర్చీలు ఇయు పరిచర్యకు చేసే తమ సభ్యులను ఇయులో పాల్గొనకుండా నియంత్రిస్తున్నాయి

**పరిష్కారం**

తల్లిదండ్రులు/పాస్టర్లకు యుఇయస్ఐ పరిచర్యపై అవగాహన కల్పించాలి.


చొరవ తీసుకోవడంలో ఇయు విద్యార్థుల విజయం లేదా వైఫల్యం ఈ దేశంలోని కళాశాల క్యాంపస్‌లలో సాక్ష్యం లేవనెత్తడాన్ని, జీవితాన్ని మార్చే మన ప్రభువైన యేసుక్రీస్తు సువార్తకు ప్రతిస్పందించడానికి అవకాశం ఉన్న ఈ దేశంలోని విద్యార్థులను చేరుకోవడాన్ని స్థూలంగా మరియు నేరుగా ప్రభావితం చేస్తుంది.

**ముగింపు**

యుఇయస్ఐ అనేది విద్యార్థులు క్రైస్తవ శిష్యులుగా ఉండటాన్ని నేర్చుకునే ప్రదేశం. వారు 'జీవన నైపుణ్యాలు' అనగా, దేవుని వాక్యాన్ని అధ్యయనం చేసి పంచుకోవడానికి, స్నేహం చేయడం, సౌవార్తీకరణ, సహవాసం చేయడం, క్రైస్తవ మనస్సు, ఆలోచనను వృద్ధి చేసుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుంటారు. వారు ప్రపంచంతో ఒక 'సంపూర్ణ' ఆరోగ్యకరమైన సంబంధాన్ని పెంపొందించుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, చేసే తప్పుల నుండి నేర్చుకోవాలి. అప్పుడే, వారు నాయకులుగా ఉండటానికి, నిర్ణయాలు తీసుకోవడానికి, బాధ్యతాయుతంగా ఉండి సహాయపడటానికి విద్యార్థుల చొరవ దోహదపడుతుంది.

('విద్యార్థి చొరవ' ఆర్టికల్‌ను వెస్ట్ తెలంగాణ స్పైకాన్-2022 సెమినార్‌లో ప్రజెంట్ చేశారు.)

శ్రీనివాస్, స్టాఫ్, సంగారెడ్డి



# UESI-TELANGANA STATE

## Regional Spiritual Conferences -2022



CENTRAL TELANGANA REGION





EAST TELANGANA REGION



NORTH TELANGANA REGION



WEST TELANGANA REGION



SOUTH TELANGANA REGION


## హార్థిక శుభాకాంక్షలు



సిస్టర్ ప్రవీణ బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. వీరు జామ్ మండలం, నిర్మల్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్నారు.



బ్రదర్ జీవరత్నం బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు వీరు స్వర్ణ, సారంగాపూర్ మండల్, నిర్మల్ జిల్లాలోని జెడ్‌పియస్‌స్‌లో స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) గా పనిచేస్తున్నారు.



# జోహన్నెస్ గుటెన్‌బర్గ్

**జో**హన్నెస్ గుటెన్‌బర్గ్ జర్మనీ దేశానికి చెందిన స్వర్ణకారుడు మరియు ఆవిష్కర్త. అతను ప్రపంచంలోనే మొట్టమొదటి మెకానికల్ మూవబుల్ టైప్ ప్రింటింగ్ ప్రెస్‌ను (కదిలే లోహపు అచ్చువేసే యంత్రం) అభివృద్ధి చేశాడు. ఆధునిక మానవ చరిత్రలో ఒక మైలురాయిగా పరిగణించబడుతున్న ప్రింటింగ్ ప్రెస్, పునరుజ్జీవనం (Renaissance), ప్రొటెస్టంట్ సంస్కరణ (Protestant Reformation) మరియు జ్ఞానోదయ యుగం (Age of Enlightenment) యొక్క పురోగతిలో కీలక పాత్ర పోషించింది. సాహిత్యంలో ఉన్న జ్ఞానాన్ని సరళ భాషలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచడానికి ఉపయోగపడింది. గుటెన్‌బర్గ్ ప్రెస్ పాశ్చాత్య ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ పుస్తకాలలో ఒకటైన బైబిల్‌ను రూపొందించడానికి ఉపయోగించబడింది. దీనిని "42-పంక్తుల బైబిల్"(42-line Bible) అని కూడా పిలుస్తారు.

### జీవితపు తొలి దశ

జోహన్నెస్ గుటెన్‌బర్గ్ సుమారు1394 మరియు 1404 మధ్య జర్మనీలోని మైంజ్ (Mainz) నగరంలో జన్మించాడని భావిస్తారు. 1900 సంవత్సరం మైంజ్ లో జరిగిన 500వ వార్షికోత్సవ గుటెన్‌బర్గ్ ఫెస్టివల్ సమయంలో జూన్ 24, 1400ను "అధికారిక పుట్టినరోజు"గా ఎంపిక చేసారు. పెట్రీషియన్ వ్యాపారి ఫ్రైలే గెన్స్‌ఫ్లీష్ జుర్ లాడెన్ (Friele Gensfleisch zur Laden) మరియు అతని రెండవ భార్య ఎల్స్ వైరిచ్ (Else Wyrich) ముగ్గురు పిల్లలలో జోహన్నెస్ రెండవవాడు. అతని కుటుంబం ఒకప్పుడు జర్మనీలోని ఉన్నత తరగతికి చెందిన వారు. అతని

తండ్రి మైంజ్‌లో గల కాథలిక్ మతపరమైన బిషప్‌కు స్వర్ణకారుడిగా కూడా పనిచేశాడు.

1411లో, మైంజ్‌లోని హస్తకళాకారులు పరిపాలకులకు వ్యతిరేకంగా చేసిన తిరుగుబాటు సమయంలో గుటెన్‌బర్గ్‌ల వంటి వందకు పైగా కుటుంబాలు విడిచిపెట్టవలసి వచ్చింది. గుటెన్‌బర్గ్ తన కుటుంబంతో కలిసి జర్మనీలోని ఎల్ట్‌విల్లే యామ్ రీన్ (అల్టావిల్లా)కి మారాడని, అక్కడ వారు అతని తల్లి ద్వారా సంక్రమించిన ఎస్టేట్‌లో నివసించారని నమ్ముతారు. చరిత్రకారుడు హెన్రిచ్ వాలౌ ప్రకారం, గుటెన్‌బర్గ్ ఎర్ఫర్ట్(Erfurt) విశ్వ విద్యాలయంలో స్వర్ణకార వృత్తిని అభ్యసించి ఉండవచ్చు. ఇక్కడ 1418లో జోహన్నెస్ డి, అల్టావిల్లా అనే విద్యార్థి పేరు నమోదు చేయబడినట్లు రికార్డులు చూపిస్తున్నాయి. యువ గుటెన్‌బర్గ్ తన తండ్రితో కలసి బహుశా గోల్డ్ స్మిత్ అప్రెంటిస్‌గా మతపరమైన ముద్రణాలయంలో కూడా పనిచేసినట్లు తెలుస్తుంది. గుటెన్‌బర్గ్ పండితులు మరియు చర్చిలలో వాడుక భాషగా ఉన్న జర్మన్ మరియు లాటిన్ రెండింటిలోనూ చదవడం మరియు వ్రాయడం నేర్చుకున్నాడు.

మార్చి 1434లో అతను వ్రాసిన ఉత్తరంలో తాను జర్మనీలోని స్ట్రాస్‌బర్గ్‌లో తన తల్లి తరుపు బంధువులతో నివసిస్తున్నాడని, బహుశా పట్టణంలోని మత పోరాట యోధులకు గోల్డ్‌స్మిత్‌గా పని చేస్తున్నాడని సూచించే వరకు అనగా తరువాతి 15 సంవత్సరాల వరకు గుటెన్‌బర్గ్ జీవితం రహస్యంగానే ఉండిపోయింది. గుటెన్‌బర్గ్‌కు వివాహం లేదా పిల్లలు ఉన్నట్లు తెలియనప్పటికీ, 1436 మరియు 1437 నుండి కోర్టు రికార్డులు అతను ఎన్నెలిన్ (Ennelin) అనే స్ట్రాస్‌బోర్గ్ మహిళ వివాహం చేసుకున్నట్లు సూచిస్తున్నాయి.

## గుటెన్‌బర్గ్ ప్రింటింగ్ ప్రెస్

1400వ శతాబ్దపు ప్రారంభంలో, ఐరోపా లోని ముద్రణ పనివారు లోహపు చెక్కను ఉపయోగించి అచ్చువేయడంలో పట్టు సాధించారు. ఆ లోహ కళాకారులలో ఒకరైన గుటెన్‌బర్గ్ ముద్రణలో ప్రయోగాలు చేయడం ప్రారంభించాడు. అదే సమయంలో, ఫ్రాన్స్, బెల్జియం, హాలండ్ మరియు ఇటలీలలోని లోహపు పనివారు కూడా అచ్చు యంత్రాలపై ప్రయోగాలు చేస్తున్నారు.

1439లో, గుటెన్‌బర్గ్ చక్రవర్తి వద్ద యాత్రికులకు పాలిష్ చేసిన మెటల్ అద్దాలను విక్రయించే ఒక నష్టం కలిగించిన వ్యాపారంలో పాలుపంచుకున్నాడని, ఈ అద్దాలు మతపరమైన "పవిత్ర కాంతి"ని సంగ్రహిస్తాయని నమ్ముతారు. వరదల కారణంగా ఆ పండుగ ఏడాదికి పైగా ఆలస్యం కావడంతో అద్దాల తయారీకి ఖర్చు చేసిన డబ్బు తిరిగి చెల్లించలేని పరిస్థితి నెలకొంది. పెట్టుబడిదారులను సంతృప్తి పరచడానికి, గుటెన్‌బర్గ్ వారిని ధనవంతులను చేసే "రహస్యం" చెబుతానని వాగ్దానం చేసినట్లు నమ్ముతారు. చాలా మంది చరిత్రకారులు గుటెన్‌బర్గ్ యొక్క రహస్యం అనేది ఒక ప్రింటింగ్ ప్రెస్ (బహుశా ఒక వైన్‌ప్రెస్‌పై ఆధారపడిన-కదిలే లోహంతో చేసిన యంత్రం) ఆలోచన అని భావిస్తున్నారు. 1448లో గుటెన్‌బర్గ్ మైంజ్‌కి తిరిగి వెళ్లాడు. 1450 నాటికి, తన బావ ఆర్నాల్డ్ గెల్థస్ నుండి తీసుకున్న రుణ సహాయంతో గుటెన్‌బర్గ్ యొక్క మొదటి ప్రెస్ పనిచేయడం ప్రారంభమయ్యింది.

తన కొత్త ప్రింటింగ్ వ్యాపారాన్ని ప్రారంభించేందుకు, గుటెన్‌బర్గ్ జోహాన్ ఫస్ట్ అనే సంపన్న వడ్డీ వ్యాపారి నుండి 800 గిల్డర్‌లను అరువుగా తీసుకున్నాడు. గుటెన్‌బర్గ్ చేపట్టిన మొదటి లాభదాయకమైన ప్రాజెక్ట్‌లలో ఇది ఒకటి. కాథలిక్ చర్చి కోసం వేలకొద్దీ పాప పరిహార పత్రాలను ముద్రించడం అనగా వివిధ పాపాలకు క్షమాపణలు పొందేందుకు సంబంధించిన సూచనలు ప్రింట్ చేశారు.

## గుటెన్‌బర్గ్ బైబిల్

1452 నాటికి, గుటెన్‌బర్గ్ తన ముద్రణ ప్రయోగాలకు నిధులు సమకూర్చడం కోసం ఫస్ట్‌తో వ్యాపార భాగస్వామ్యంలోకి ప్రవేశించాడు. గుటెన్‌బర్గ్ తన ముద్రణ ప్రక్రియను మెరుగుపరచడం కొనసాగించాడు మరియు 1455 నాటికి అనేక బైబిల్ కాపీలను ముద్రించాడు. లాటిన్‌లో మూడు సంపుటాల తో కూడిన గుటెన్‌బర్గ్ బైబిల్ రంగులతో కూడిన ఆకర్షణీయమైన దృష్టాంతాలతో ఒక్కో పేజీకి 42 పంక్తులు కలిగి ముద్రించబడింది.



గుటెన్‌బర్గ్ బైబిల్ అక్షర పరిమాణం ప్రకారం పేజీకి

42 పంక్తులకు మాత్రమే పరిమితం చేయబడ్డాయి. ఇది పెద్దది అయినప్పటికీ, వచనాన్ని చదవడానికి చాలా సులభం చేసింది. చదవగలిగే ఈ సౌలభ్యం చర్చి మతాధికారులలో ఎక్కువగా ప్రజాదరణ పొందింది. మార్చి 1455లో వ్రాసిన ఒక లేఖలో, భవిష్యత్ పోప్‌గా ఎంచబడుతున్న పియస్ II కార్డినల్ కార్వాజల్ గుటెన్‌బర్గ్ బైబిళ్లను సిఫారసు చేస్తూ- "స్క్రిప్ట్ చాలా చక్కగా మరియు స్పష్టంగా ఉంది, అనుసరించడం కష్టం కాదు - మీ దయ వల్ల శ్రమ లేకుండా మరియు అద్దాలు లేకుండా అందరూ చదవగలరు" అని సిఫారసు చేశాడు.

దురదృష్టవశాత్తు, గుటెన్‌బర్గ్ తన ఆవిష్కరణను ఎక్కువ కాలం ఆస్వాదించలేకపోయాడు. 1456లో, అతని ఆర్థిక మద్దతుదారు మరియు భాగస్వామి జోహాన్ ఫస్ట్ 1450లో తనకు అప్పుగా ఇచ్చిన డబ్బును దుర్వినియోగం చేశాడని గుటెన్‌బర్గ్‌పై ఆరోపించి దానిని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశాడు. 6% వడ్డీతో, గుటెన్‌బర్గ్ తీసుకున్న 1,600 గిల్డర్‌లు ఇప్పుడు 2,026 గిల్డర్‌లకు పెరిగింది. గుటెన్‌బర్గ్ నిరాకరించినప్పుడు లేదా రుణాన్ని తిరిగి చెల్లించలేనప్పుడు, ఫస్ట్ అతనిపై ఆర్చ్ బిషప్ కోర్టులో దావా వేసాడు. కోర్టు గుటెన్‌బర్గ్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ప్రింటింగ్ ప్రెస్‌ను తాకట్టుగా స్వాధీనం చేసుకోవడానికి ఫస్ట్ అనుమతించబడ్డాడు. గుటెన్‌బర్గ్ యొక్క అచ్చుయంత్రాలు మరియు అచ్చు పలకలు అతని దగ్గర ఉద్యోగిగా ఉన్న ఫస్ట్ యొక్క కాబోయే అల్లుడు పీటర్ స్కాఫర్‌కు దక్కాయి. ఫస్ట్ గుటెన్‌బర్గ్ 42-లైన్ బైబిళ్లను ముద్రించడం కొనసాగించాడు, చివరికి దాదాపు 200 కాపీలను ప్రచురించాడు. వాటిలో 22 మాత్రమే ప్రస్తుతం ఉన్నాయి.

దీని ఫలితంగా దివాలా తీసిన గుటెన్‌బర్గ్ 1459లో బాంబెర్గ్ పట్టణంలో ఒక చిన్న ప్రింటింగ్ దుకాణాన్ని ప్రారంభించాడని నమ్ముతారు. 42-లైన్ బైబిల్‌తో పాటు, గుటెన్‌బర్గ్ కొంతమంది చరిత్రకారులు, ఫస్ట్ మరియు స్కాఫర్ ప్రచురించిన 'బుక్ ఆఫ్ సాల్టర్' (Book of Psalter) ను ముద్రించాడు. ఫాంట్‌లు మరియు ముద్రణలో వినూత్న పద్ధతులు గుటెన్‌బర్గ్ రూపొందించాడు. 1452-1453 మధ్య కాలంలో గుటెన్‌బర్గ్ యొక్క మొట్టమొదటి టైప్‌ఫేస్‌ని ఉపయోగించి రూపొందించబడిన "ది సిబిల్స్ ప్రోఫెసీ" (The Sibyls Prophecy) అనే పద్యం యొక్క నమూనా కనుగొనబడింది. గుటెన్‌బర్గ్ ప్రెస్ నుండి కనుగొన్న పురాతన మాన్యుస్క్రిప్ట్, జ్యోతిష్కుల కోసం గ్రహాల పట్టికను కలిగి ఉన్న పేజీని 1903లో మైంజ్‌లోని గుటెన్‌బర్గ్ మ్యూజియమ్‌కు విరాళంగా ఇవ్వబడింది.

## కదిలే లోహపు అచ్చుయంత్రం

ముద్రణా రంగం శతాబ్దాలుగా సిరామిక్ లేదా చెక్క దిమ్మెలతో తయారు చేయబడిన కదిలే యంత్రాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, గుటెన్‌బర్గ్ కదిలే లోహపు టైప్ ప్రింటింగ్‌ను కనుగొన్న వ్యక్తిగా ఘనత పొందాడు. వ్యక్తిగతంగా చేతితో చెక్కిన చెక్కకు బదులుగా, గుటెన్‌బర్గ్ ప్రతి అక్షరం లేదా చిహ్నం యొక్క లోహపు అచ్చులను తయారు చేశాడు, అందులో అతను రాగి లేదా సీసం వంటి కరిగిన లోహాన్నిఉపయోగించాడు. ఫలితంగా వచ్చిన మెటల్ "స్లగ్" అక్షరాలు చెక్క బ్లాకుల కంటే స్థిరమైనవి మరియు మన్నికైనవి. అవి అక్షరాలను మరింత సులభంగా చదవగలిగే విధంగా ముద్రించగలిగేవి. చెక్కిన చెక్క అక్షరాల కంటే లోహపు చెక్కలతో అక్షరాలు చాలా త్వరగా ఎక్కువగా ఉత్పత్తి చేయబడుతాయి. ప్రింటర్ ఒకే అక్షరాలను ఉపయోగించి అనేక విభిన్న పేజీలను ప్రింట్ చేయడానికి అవసరమైనప్పుడు వ్యక్తిగత మెటల్ లెటర్ స్లగ్‌లను అమర్చవచ్చు.

ప్రచురణల కొరకు వుడ్‌బ్లాక్ ప్రింటింగ్ కంటే కదిలే లోహపు ప్రింటింగ్ లో పేజీలను అమర్చడం చాలా వేగమైనది మరియు ఖర్చు తక్కువతో కూడినదని నిరూపించబడింది. గుటెన్‌బర్గ్ బైబిల్ యొక్క అధిక నాణ్యత మరియు కొనగలిగిన స్థోమత ఐరోపాకు కదిలే లోహ యంత్రాన్ని పరిచయం చేసింది మరియు అది ప్రింటింగ్‌లో అత్యధికులు ఇష్టపడే పద్ధతిగా బహుళ ప్రాచుర్యం పొందింది.

## మలిదశ మరియు మరణం

కొంతమంది చరిత్రకారుల ప్రకారం, గుటెన్‌బర్గ్ ఫస్ట్‌తో కలిసి పని చేయడం కొనసాగించాడు, అయితే ఇతర పండితులు ఫస్ట్ గుటెన్‌బర్గ్‌ను వ్యాపారం నుండి తరిమివేసినట్లు చెప్తారు. 1460 తర్వాత, అతను అంధత్వం కారణంగా ముద్రణను పూర్తిగా విడిచిపెట్టినట్లు తెలుస్తుంది

జనవరి 1465లో, అడాల్ఫ్ వాన్ నస్సా-

వైస్‌బాడెన్, మైంజ్ యొక్క ఆర్చ్ బిషప్, గుటెన్‌బర్గ్ విజయాలను గుర్తించి అతనికి 'Hofmann - a gentleman of the court' బిరుదును ఇచ్చి సత్కరించాడు. ఈ గౌరవం ద్వారా గుటెన్‌బర్గ్‌కు ద్రవ్య రూపంగా మరియు చక్కటి దుస్తులు, అలాగే 2,180 లీటర్లు (576 గ్యాలన్లు) ధాన్యం మరియు 2,000 లీటర్లు (528 గ్యాలన్లు) వైన్లను పన్నురహితంగా అందించబడింది.

గుటెన్‌బర్గ్ ఫిబ్రవరి 3, 1468న మైంజ్లో మరణించాడు. తాను సాధించిన విజయాలకు తగిన గుర్తింపు లేకుండా మైంజ్ లోని ఫ్రాన్సిస్కాన్ చర్చి యొక్క స్మశానవాటికలో ఖననం చేయబడ్డాడు. రెండవ ప్రపంచ యుద్ధంలో చర్చి మరియు స్మశానవాటిక రెండూ ధ్వంసమైనప్పుడు గుటెన్‌బర్గ్ సమాధి కూడా నాశనం చేయబడింది.

1837లో డచ్ శిల్పి బెర్టెల్ థోర్వాల్డ్‌సెన్ చే చెక్కబడిన మైంజ్ లోని గుటెన్‌బర్గ్ ప్లాట్జ్‌లో ప్రఖ్యాతిగాంచిన విగ్రహంతో సహా అనేక గుటెన్‌బర్గ్ విగ్రహాలు జర్మనీలో నేటికీ కనిపిస్తాయి. మైంజ్ నగరంలో జోహన్నెస్ గుటెన్‌బర్గ్ విశ్వవిద్యాలయం మరియు గుటెన్‌బర్గ్ మ్యూజియం ఏర్పాటు చేయబడ్డాయి.

నేటికీ గుటెన్‌బర్గ్ పేరు మరియు విజయాలు 'ప్రాజెక్ట్ గుటెన్‌బర్గ్' ద్వారా స్మరించబడుతున్నాయి. ఇది 60,000 కంటే ఎక్కువ ఉచిత ఈ-బుక్‌లను కలిగి ఉన్న పురాతన డిజిటల్ లైబ్రరీ. 1952లో, యునైటెడ్ స్టేట్స్ పోస్టల్ సర్వీస్ మూవబుల్-టైప్ ప్రింటింగ్ ప్రెస్‌ను గుటెన్‌బర్గ్ కనుగొన్నందుకు గుర్తుగా అతని ఐదు వందల సంవత్సరపు వార్షికోత్సవ స్టాంపును విడుదల చేసింది.

### ముగింపు

16వ శతాబ్దంలో శక్తివంతమైన క్యాథలిక్ చర్చ్‌ను చీల్చిన యూరోపియన్ పునరుజ్జీవనం మరియు ప్రొటెస్టంట్ సంస్కరణలలో గుటెన్‌బర్గ్ కనిపెట్టిన ప్రింటింగ్ ప్రెస్ ఎంతో ఉపయోగపడింది. ఐరోపా ఖండమంతటా అక్షరాస్యతను బాగా పెంచింది. ఉన్నతవర్గం మరియు మతాధికారులు శతాబ్దాలుగా విద్య మరియు అభ్యాసంపై కలిగి ఉన్న గుత్తాధిపత్యాన్ని విచ్ఛిన్నం చేసింది. పెరుగుతున్న అక్షరాస్యత ద్వారా సాంస్కృతిక మరియు స్వీయ-అవగాహన పుంజుకుంది. అభివృద్ధి చెందుతున్న ఐరోపాలోని మధ్యతరగతి ప్రజలు సాధారణంగా మాట్లాడే మరియు రాయడానికి ఉపయోగించే భాషగా లాటిన్‌ను కాకుండా స్వంతగా, సులభంగా అర్థం చేసుకోగలిగే వారి మాతృభాషను ఉపయోగించడం ప్రారంభించారు. చేతితో వ్రాసిన మాన్యుస్క్రిప్ట్‌లు మరియు వుడ్‌బ్లాక్ ప్రింటింగ్ అనే ఈ రెండింటికంటే ఎన్నో విధాలుగా మెరుగైన గుటెన్‌బర్గ్ యొక్క ప్రింటింగ్ టెక్నాలజీ ఐరోపాలో ముద్రణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రపంచం అంతటా వ్యాపించింది.

అచ్చు వేసే యంత్రాన్ని కనుగొనడం ద్వారా దైవ గ్రంథాన్ని అందరికీ అందుబాటులోనికి తెచ్చిన గుటెన్బర్గ్ చిరస్మరణీయుడు. సాంకేతిక ఆవిష్కరణలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలి. క్రైస్తవ యువత సాంకేతికతను అందిపుచ్చుకొని క్రీస్తు రాజ్య వ్యాప్తికి తమ మేథస్సును అంకితం చేయాలి.



**16వ శతాబ్దంలో శక్తివంతమైన క్యాథలిక్ చర్చ్‌ను చీల్చిన యూరోపియన్ పునరుజ్జీవనం మరియు ప్రొటెస్టంట్ సంస్కరణలలో గుటెన్‌బర్గ్ కనిపెట్టిన ప్రింటింగ్ ప్రెస్ ఎంతో ఉపయోగ పడింది. ఐరోపా ఖండమంతటా అక్షరాస్యతను బాగా పెంచింది. ఉన్నత వర్గం మరియు మతాధికారులు శతాబ్దాలుగా విద్య మరియు అభ్యాసంపై కలిగి ఉన్న గుత్తాధిపత్యాన్ని విచ్ఛిన్నం చేసింది.**

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్



కథానిక

# విద్యార్థి డాట్ కామ్

ఎప్పుడు చూసినా మొబైల్ పట్టుకొనే కన్పిస్తావు. ఆ చేతిలో పుస్తకం కన్పించదే? గట్టిగా కేకేసింది అమ్మ. క్లాస్ గ్రూపులో వచ్చిన మెసేజెస్ చెక్ చేసుకుంటున్న నేను ఉలిక్కిపడి, తేరుకున్నాను. తేరుకొని, అమ్మా! నేను క్లాసుకు సంబంధించినవే చూస్తున్నాను. ఇంక వేరేవి ఏవీ చూడట్లేదు అన్నాను నచ్చజెపుతూ. ఎప్పుడు చూసినా ఆ ఫోను పట్టుకొని, ఏదో టైపు చేస్తుంటావు. పుస్తకం పట్టుకొని చదువుతున్న దాఖలాలు కన్పించవు అంటూ మళ్ళీ కేకేసినట్లు మాట్లాడింది వంటింట్లో నుండి. దేవుడి దయ వల్ల ఇంకే గొడవలూ లేవు ఇంట్లో నీవే గొడవలు సృష్టిస్తున్నావు. ఆ మొబైల్ వల్ల అంటూ బాధగా, చెప్పింది పెద్దగానే.

నా రెండు చేతులతో తలపట్టుకొని కూర్చున్నాను మొబైలు పక్కన పెట్టి. ఇంతలో లెక్చరర్ షేర్ చేసిన పిడిఎఫ్ ఫార్మాట్లో ఉన్న క్లాస్ నోట్స్ నోటిఫికేషన్లో కన్పించింది. కాని తీసి చూడాలంటే భయమేసి అలానే కూర్చున్న. చాలా సేపటి తర్వాత మొబైలు తీసి క్లాస్ నోట్స్ చెక్ చేయబోయా. ఎదురుగా అమ్మ చేతిలో స్నాక్స్‌తో చాలా అసహనంగా కోపంగా నిలబడివుంది. నేనేమి చెప్పిన వినే స్థితిలో లేనే లేదు.

అడపాదడపా కాదు. రోజూ ఇలాటి పరిస్థితి వస్తూనే ఉంది. గొడవలు అవుతూనే ఉన్నాయి. ఇలాంటి సందర్భంలో నాన్న ఉంటే ఇంకా కొంచెం ఉద్రిక్తంగా ఉంటుంది పరిస్థితి. నాన్న ఇంట్లో లేని సమయాల్లో వచ్చే ఫోను గొడవలు జరుగుతుంటాయి, సద్దుమణుగుతూ ఉంటాయి. ఈ కరోనా వచ్చి కొంతమందిని తనతో తీసికెళ్ళింది. అది చాలక డిజిటల్ సంస్కృతిని తన గుర్తుగా వదిలి వెళ్ళింది. లెక్చరర్స్ ఎవరూ నోట్స్ బోర్డు పైన రాయడం లేదు. పిపిటి షేర్ చేసి ఎక్స్‌ప్లెయిన్ చేయడం, క్లాస్‌నోట్స్ గ్రూపులో షేర్ చేయడం మామూలయ్యింది. క్లాసుకు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలన్నా, నోట్స్ రాసుకోవాలన్నా, నాకు నా మొబైలే గతి. అదేంటో గాని రోజూ కాలేజీకి వెళ్తున్నా, తెలియని సమాచారం వాట్సప్ గ్రూపులోనే తెలుస్తుంది.

అసలు నేనేమి మిస్‌యూజ్ చేస్తున్నాను? సరదాగా ఫ్రెండ్స్, క్లాస్‌మేట్స్ స్టేటస్‌లు చూస్తా. వాట్సాప్‌లు చెక్ చేస్తా. గిటారు నేర్చుకుంటున్నాను కాబట్టి కొత్త సాంగ్స్‌కు కార్డ్స్ చెక్ చేసుకుంటాను, పాటలు వింటాను. అమ్మ లేదా నాన్న వాళ్ళ పర్మిషన్‌తోనే కొత్తగా డౌన్‌లోడ్ చేసిన 'కారు' గేమ్ ఆడుతాను. అది ఆడుతున్నంత సేపు కారు నేనే నడిపినంత ఫీలింగ్ ఉంటుంది. ఎంతో ఎంజాయ్ చేస్తాను. ఇంతే గదా ఏముందబ్బ దీంట్లో చేయరానంత తప్పు అనుకున్నా తల గోక్కుంటూ!

ఒక వేళ నువ్వు ఫోన్‌ను మిస్‌యూజ్ చేయకపోయినా,

వీటన్నిటికీ టైమెంత మిస్ యూజవుతూవుంది? అని అమ్మ సూటిగా అడిగింది. ఇంతవరకు నేను మనసులోనే అనుకున్నానని అనుకున్న విషయాలు బయటకే అన్నానని అర్థమయ్యింది. ఈ మధ్య బైబిలు కూడా సెల్‌లోనే చదువుతున్నావు. నీ క్వయిట్ టైం ఏదో మొక్కుబడిగానే చేస్తున్నావు. నీవు డిజిటల్ బైబిలు చదువుతూ వున్నప్పుడు, వాట్సాప్ మెసేజీలు వచ్చి నిన్ను డిస్టర్బ్ చేయవా? ఎంత కాలం గిటార్ కార్డ్స్ నెట్‌లో చూసి నేర్చుకుంటావు. సొంతంగా నేర్చుకోవడానికి ట్రై చెయ్యి లేదా విద్యార్థి గీతావళిలో బోలెడన్ని పాటలు వాటి కార్డ్స్ ఉన్నాయి. వాటిని ఎప్పుడైనా ట్రై చేశావా? ఇ.సి, డి.టి, చివరికి యల్.టికి కూడా అటెండయ్యావు. ఏదీ? ఆ ఆత్మీయ పరిపక్వత? కాస్త సెలవు రోజునన్న దేవుడితో పర్సనల్‌గా గడుపుతావేమోనన్న ఆశ. పర్సనల్ ప్రేయర్, బైబిల్ స్టడీ పూర్తిగా మర్చిపోయావు.

టైం దొరికితే చాలు ఫోను పైనే ధ్యాస. చదువు ఎప్పుడో అటకెక్కింది. నిన్ను విలువ పెట్టికొని నీ పట్ల అద్భుతమైన ప్రణాళికలు చేసిన దేవుడి ఉద్దేశ్యాలు ఏమవ్వాలి? నిన్ను కనిపెంచుతూ, పోషిస్తున్న తల్లిదండ్రుల ప్రయాస ఏమవ్వాలి? అదంతా బూడిదలో పోసిన పన్నీరు కాదా? అంది.

“మంచి చేయ నెరిగి ఉండి కూడా అది చేయక పోవడమే పాపం” అని బైబిలు చెప్తూవుంది. ఏది మంచిది? ఏది చెడు? అనే వివేచన నీకుంది. నీవు మంచి చేయడం లేదంటే చెడే చేస్తున్నానని అర్థం. ఇప్పటికైనా మించిపోయిందేమి లేదు.

రక్షణానందాన్ని మరలా పుట్టించమని దేవుని అడుగు. ఒక మంచి విద్యార్థిలా నీ కాలేజీలో సాక్ష్యం కలిగి, చీకటిలో మగ్గుతున్న విద్యార్థులకు క్రీస్తు వెలుగు చూపు. నువ్వే నెమ్మదిగా చీకట్లోకి వెళ్ళిపోకు అంటూ బాధగా చెప్తూ కన్నీళ్ళు తుడుచుకుంటూ వెళ్ళి పోయింది అమ్మ. నా పనులు నా తల్లిదండ్రులనే ఇంత బాధపెడితే, దేవుని ఇంకెంత బాధపెడతాయి అనుకుంటూ అమ్మ వెళ్తున్న వైపు చూస్తూ, ఆలోచిస్తూ ఉండిపోయా.

చేగూడి శ్యామలా కృపారావ్, టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

✦✦✦✦✦✦✦✦

## సెప్టెంబర్ '22 పజిల్ - గలతీయులకు (5 - 6 అధ్యాయాలు)

**జవాబులు**

| అడ్డం | నిలువు |
|---|---|
| 1. యేసుక్రీస్తునందుండువారికి | 1. యేసు యొక్క |
| 5. నిత్యజీవమను | 2. క్రీస్తు నియమమును |
| 7. ముద్రలు | 3. దేవుని రాజ్యమును |
| 8. ప్రేమించుము | 4. నీతికలుగునను నిరీక్షణ |
| 9. మోసపోకుడి | 6. మేలు చేయుట |
| 11. పౌలు | 10. సత్యము |
| 12. స్వాతంత్ర్యము | 13. ధర్మశాస్త్రము |
| 14. నీతిమంతులని | 16. సిలువ |
| 15. పులిసినపిండి | |

**విజేతలు:**

1. వై.సంతోష ఇమ్మాన్యుయేల్ సంగారెడ్డి

2. కిరణ్ కుమార్, స్టాఫ్ కోఆర్డినేటర్, మంచిర్యాల

LIBRARY

# BOOK REVIEW

Title : THE TECH-WISE FAMILY

Sub Title : Everyday Steps for Putting Technology in its Proper Place

Author : Andy Crouch

No.of Pages : 217


Publisher : Baker Books

Price : Rs.279/-



Technology is literally everywhere in our homes—not only the devices in our pockets but the invisible electromagnetic waves that flood our homes. This change has come about overnight, in the blink of an eye, in terms of human history and culture.

The proper place for technology won't be exactly the same for every family and it is not the same at every stage of our lives. But almost anything is better than letting technology overwhelm us with its default settings, taking over our lives and stunting our growth in the ways that really matter.




Andy discusses many areas of technology that influence our lives. When technology assists us in bonding with the real people we have been given to love, it is in its proper place. It's out of place when we end up bonding with people at a distance, like celebrities, whom we will never meet. Technology is in its proper place when it starts great conversations. It's out of its proper place when it prevents us from talking with and listening to one another, etc.

Nowadays, four areas emerge as the most challenging for parents. They are discipline, time management, helping children, and good moral character.

It's a complex, rapidly changing world, and parents today are feeling it. Nearly eight in ten parents (78%) believe that they have a more complicated job raising their kids today than their parents did raising them. Monitoring technology usage tops the list of what they believe contributes to this difficulty. Beyond that, parents seem to most often identify issues that feel out of their control and that are global in scope: a more dangerous world or a lack of common morality. The consequences of these difficulties feel dire and so, perhaps, they scare parents more than local or personal factors such as finances, bullying at school, or high academic pressures.

In the first part of the book, Andy writes about three basic choices, the foundation for everything else. In the second part, he writes about the disciplines we can put in place every day to have a healthier life with technology, from the moment we wake up until the end of the day. And in the third part, he discusses the two biggest tasks we were made for.

This book is about much more than just social media, or even screens. It's about how to live as full, flourishing human beings. Maybe it will even turn out that in that quest for flourishing, technology in its proper place can actually help.

## Ten Tech-Wise Commitments

1. We develop wisdom and courage together as a family.
2. We want to create more than we consume. So, we fill the centre of our home with things that reward skill and active engagement.
3. We are designed for the rhythm of work and rest. So, one hour a day, one day a week, and one week a year, we turn off our devices and worship, feast, play, and rest together.
4. We wake up before our devices do, and they "go to bed" before we do.
5. We aim for "no screens before double digits" at school and at home.
6. We use screens for a purpose, and we use them together rather than aimlessly and alone.
7. Car time is conversation time.
8. Spouses have one another's passwords, and parents have total access to children's devices.
9. We learn to sing together, rather than letting recorded and amplified music take over our lives and worship.
10. We show up in person for the big events in life. We learn how to be human by being fully present in our moments of greatest vulnerability. We hope to die in one another's arms.

Some portions of this book and Andy Crouch's videos are available on the internet. You can buy this book online.

## About the Author

Andy Crouch is an American author and speaker. He received his M.Div. from Boston University School of Theology. He is a classically trained musician. For ten years, he was a campus minister with InterVarsity Christian Fellowship at Harvard University. He worked as an executive editor of Christianity Today from 2012 to 2016. His articles were published in many leading journals. He lives with his family in Swarthmore, Pennsylvania.



**Ruth Vinay,** Graduate, Pragathinagar, Hyderabad

కౌన్సిలింగ్



# వివాహము - పూర్వ సలహాలు

"... మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు ..." (రోమా 12:1-2)

వివాహము అనేమాట కొంతమందిని భయానికి మరికొంతమందిలో ఉత్సాహానికి గురిచేస్తుంది. వివాహము ఎప్పుడు, ఎవరిని, ఎందుకు, ఎక్కడ, ఎలా చేసుకోవాలి అనే ప్రశ్నలు మన యువ గ్రాడ్యుయేట్లను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. మన యువ గ్రాడ్యుయేట్లు వారి కుటుంబ సభ్యుల నుండి వారి స్నేహితుల నుండి బంధువులు, తోటివారి నుండి కూడా ప్రస్తుత వివాహ పోకడలు విషయంలో చాలా ఒత్తిడికి గురవుతున్నారు. వివాహానికి ముందు మన యువ గ్రాడ్యుయేట్లు దేవుని వాక్యానుసారంగా, దేవుని చిత్తానికి లోబడి ఎప్పుడు ఎవరిని ఎలా వివాహం చేసుకోవాలోఅనే విషయాల గురించిన సలహాలు తీసుకోవడం మంచిది.

**నిర్వచనం**

వివాహం యొక్క బైబిల్ దృక్పథం దేవుడిని సేవించే ఉద్దేశ్యంతో వివిధ కుటుంబాలకు చెందిన ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ యొక్క స్వచ్ఛంద, లైంగిక మరియు బహిరంగ సాంఘిక కలయిక. - క్రిష్టోఫర్ యాష్

వివాహం అనేది మానవ జీవితానికి మార్పులేని పునాదిగా దేవుడు అందించిన సృష్టి క్రమంలో దేవుడు మొదటగా స్థాపించాడు. వివాహం ఉనికిలో ఉంది, దాని ద్వారా మానవత్వం పిల్లల ద్వారా, నమ్మకమైన సాన్నిహిత్యం ద్వారా మరియు సరైన లైంగిక సంబంధాల ద్వారా దేవునికి సేవ చేయగలదు.

**1. వివాహం గురించి సరైన అవగాహన**

వివాహం గురించి సరిగా సిద్ధపడవలెననిన దాని గురించి దేవుని ఏర్పాటుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. వివాహాన్ని దేవుడుద్దేశించాడు, సృష్టించాడు దానికి అవసరమైన ఏర్పాట్లు చేశాడు. ఆది 2:8 లో "నరుడు ఒంటరిగా ఉండటం మంచిది కాదు, వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదుననుకొనెను". అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి స్త్రీ పురుషుల వివాహం ద్వారా దేవుడు తన మహిమను చూపించాలి అనుకున్నాడు. వివాహము దేవుని రాజ్య వ్యాప్తికి దోహదపడుతుంది. వివాహము ద్వారా దేవుడు నీకు సరైన జీవిత భాగస్వామిని ఇచ్చి నీవు క్రీస్తు స్వరూపము లోనికి మారునట్లు సహాయము చేయును. వివాహము దేవుని విమోచన ప్రేమ యొక్క సజీవ దృశ్యమై యున్నది.

**2. వివాహము చేసుకొనుట వలన ప్రయోజనాలు**

ఒంటరిగా ఉండటంకంటే వివాహమాడటం వల్ల చాలా ప్రయోజనాలు కలవు.

1. దేవుడు తన ఉద్దేశాలను కుటుంబం ద్వారా నెరవేర్చుకుంటాడు

2. సహచర్యం, భావోద్వేగ మద్దతు, శారీరక సాన్నిహిత్యం, జీవిత అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకొనుట

3. నీ జీవితంలో ఒక ప్రత్యేకమైన వ్యక్తి ఉండుట ఎంతో మేలు. వారు నీ విజయాన్ని ప్రోత్సహించేవారు, నీ సవాళ్లలో నిన్ను ధైర్యపరిచేవార, బాధలు కలిగినప్పుడు నీకు మద్దతు తెలిపేవారు, పరిస్థితులు ఎలా ఉన్నా నిన్ను ప్రేమించే వారుగా ఉంటారు

### 3. వివాహాలలో ప్రస్తుత క్రైస్తవ పోకడలు

కుల పక్షపాతం, రంగు, ప్రేమ వివాహాలు, కుటుంబ సంబంధాలు, ఉద్యోగ భద్రత, కుటుంబ ఒత్తిళ్లు, పాత ఆచారాలు, చిన్ననాటి స్నేహాలు, వర కట్న వివాహాలు, ఆస్తి వివాహాలు మొదలుగునవి.

### 4. వివాహాలలో బైబిల్ అవగాహన

మన దేవుడు...

#### ఎ.వివాహ వ్యవస్థాపకుడు

- మనిషి ఒంటరిగా ఉండడం మంచిది కాదు (ఆది 2:18)
- మనిషి పక్కటెముక నుండి హవ్వను సృష్టించాడు.
- ఆమెను ఆ వ్యక్తి వద్దకు తీసుకెళ్లి ఆశ్చర్యపరిచాడు.
- దేవుడు విడాకులను అసహ్యించుకుంటాడు (మలాకీ 2:16).

#### బి.ఉద్దేశించబడింది

- సంతానం (ఆది 1:28).
- పరిశుద్ధత (1 కొరింథీ 7:22)
- స్థాపించబడింది (ఎఫెసీ 5:22-33)
- క్రీస్తు సంఘానికి శిరస్సు అయినట్లే భర్త భార్యకు శిరస్సు.
- స్వలింగ సంపర్కం, వివాహానికి ముందే సెక్స్, బహు భార్యత్వాన్ని దేవుడు ఒప్పుకోడు

#### సి.వివాహం ఒక ఒడంబడిక

“కావున, పురుషుడు తన తండ్రిని మరియు తల్లిని విడిచిపెట్టి, తన భార్యకు హత్తుకొనును ఏక శరీరమై యుందురు” (ఆది 2:24). “ఆమె నీకు తోడై నీవు చేసిన నిబంధనకు పాత్రురాలు కాదా, నీ పెండ్లి భార్య కదా” (మలాకీ 2:14).

వివాహ నిబంధన అనగా స్త్రీ పురుషుల మధ్య దేవుని ఏర్పాటు బట్టి జీవితాంతం కలిసి జీవించుటకు చేసుకున్న నిబంధన. దేవుడు దానికి ఒక కొత్తదనాన్ని జోడించాడు. అదేదనగా, ఆయనే వివాహ నిబంధనకు మూలకారణంగా ఉండి దానిలో మూడవ వ్యక్తిగా ఉన్నాడు. దేవుడు ఏర్పాటు చేసిన నిబంధన వివాహము జీవితాంతం భార్య భర్తలు సహవాసము, ప్రేమ, సమాధానము, లైంగిక పవిత్రత, అభివృద్ధి కలిగి ఉండేటట్లు చేస్తుంది.

#### డి.వివాహ ప్రత్యేకత

వివాహము శాశ్వతమైనది, పవిత్రమైనది, సాన్నిహిత్యమైనది మరియు ఒకరికి ఒకరు మాత్రమే కాక అది ప్రత్యేకమైనది (ఆది 2:22-25, 1 కొరిం 7:2-5). అనగా ఇరువురి మధ్య వున్న వివాహ నిబద్ధతలో వేరే ఏ ఇతర మానవ సంబంధము యొక్క జోక్యం వుండరాదు. దానివలన, యేసుక్రీస్తు వివాహము యొక్క లైంగిక అనైతికతను, వ్యామోహమును కూడా చాలా తీవ్రంగా ఖండించారు. ప్రత్యేకమైన వివాహబంధంలో మాత్రమే ఒకరినొకరు సంపూర్తిగా తమ్మును తాము ఇచ్చుకొనగలరు.

### ఇ.విడిచిపెట్టుట, ఏకమగుట మరియు ఒక శరీరమగుట గురించి అవగాహన

#### ఎ.విడిచిపెట్టుట

- దీనిని సరైన విధంగా అర్థం చేసుకోవాలి. తల్లిదండ్రుల పట్ల మన బాధ్యతను, మన విధిని మన శ్రద్ధను వదిలిపెట్టడం అని కాదు కాని, మానసికంగా, ఆర్థికంగా వారిపై ఆధారపడటం వదలి ఒకరికి ఒకరు దగ్గరవటం.
- ఎల్లప్పుడూ మనం తల్లిదండ్రులను అంటిపెట్టుకుని వేళ్ళాడ రాదు. వారిని విడిచి మన జీవిత భాగస్వామిని అంటిపెట్టుకుని వుండాలి. అనగా వివాహం తరువాత మన జీవితాలను తల్లిదండ్రులు శాసించేట్లుగా వుండరాదు. వారి సూచనలను, సలహాలను గౌరవిస్తూ మనం మన స్వంత నిర్ణయాలను తీసుకోవాలి.
- మన జీవిత భాగస్వామి యొక్క బలహీనతలను తీసుకొని మన పేరెంట్స్ యొద్దకు పరిగెత్తరాదు.
- మనం ఆర్థికంగా స్వతంత్రులమై యుండి తల్లిదండ్రుల మీద ఆధారపడకూడదు.
- అది మన హృదయము యొక్క వైఖరియై యున్నది.
- ఇంకొక సమస్య ఏమిటంటే మన వివాహానంతరం మన తల్లిదండ్రులు మనలను విడిచి ఉండలేరు. దానిని కూడా చాలా సున్నితంగా పరిష్కరించుకోవాలి. మనం తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధువుల కంటే జీవిత భాగస్వామికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి.

#### బి.ఏకమగుట

- గ్రీకు భాషలో అది ‘స్టిక్ లైక్ గ్లూ’ అంటారు. రెండు వస్తువులను లేక రెండు లోహములను ‘గ్లూ’తో గాని

'వెల్డింగ్' ద్వారా గాని విడిపోకుండా అంటించుట. వివాహ బంధంలో దేవుడు అలా చెయ్యాలని కోరుచున్నాడు. మనం తల్లిదండ్రులను వదలి భాగస్వామిని హత్తుకోవాలి. జీవితాంతం వారిని అంటిపెట్టుకుని ఉండాలి.

✠ ఈ దినాలలో చాలా మంది తల్లిదండ్రులు లేక అత్తమామలు కూతురు, కొడుకు, అల్లుడు, కోడలు ఎవరో ఒకరిని తమ స్వాధీనంలో ఉంచుకుని భార్యా భర్తల మధ్య సరైన బంధం ఏర్పడకుండా అడ్డుపడుతున్నారు. దాని వలన నూతన దంపతులు ఒకరిని ఒకరు అర్థం చేసుకోలేక, మనస్పర్థలు, అశాంతి, అసంతృప్తికి గురవుచున్నారు. దేవుడు మీ కుటుంబాలను కట్టే ప్రక్రియలో మీ తల్లిదండ్రులను దేవుని పనికి అడ్డ తగలనీయవద్దు.

**సి ఏక శరీరమగుట**

లైంగికత, సంతానం వివాహాన్ని మరియు కుటుంబాన్ని ఒకచోట చేర్చుతాయి. పిల్లలు లేకపోయినా వివాహం పూర్తవుతుందని గుర్తుంచుకోండి.

**5.వివాహం కొరకు సిద్ధపాటు**

**ఎ.ఎప్పుడు చేసుకోవాలి ?**

చదువు పూర్తి అయ్యి ఉద్యోగం వచ్చిన తరువాత మాత్రమే పురుషులు వివాహం గురించి ఆలోచించాలి. కొంత డబ్బు సమకూర్చుకొన్న తరువాత చేసుకుంటే ఇంకా మంచి ఆలోచన. పురుషుడు కుటుంబమును పోషించాలి, సంరక్షించాలి. "తమ పిల్లలను, తమ ఇంటివారిని బాగుగా ఏలువారునై యుండవలెను" (1 తిమో 3:12). వివాహము చేసుకునేవారికి సరైన వయస్సు, శారీరక, మానసిక, భావోద్రేక మరియు ఆత్మీయ పరిపక్వత అవసరము. పురుషునికి నాయకత్వ లక్షణాలు మరియు స్వంతంగా నిర్ణయాలు తీసుకునే శక్తి వుండాలి. వివాహము, సెక్స్ మరియు కుటుంబము గురించి కొంత జ్ఞానమును, మంచి పుస్తకములు చదువుట ద్వారాను, సలహాలు తీసుకొనుట ద్వారాను పొందవలెను.



✠ వివాహం దానికి సంబందించిన విషయాల మీద వివాహం తరువాత సెక్స్, కుటుంబ బాధ్యతలు, బంధాలు, మొదలగు వాటి మీద అవగాహన కలిగివుండాలి.

✠ వివాహం తర్వాత బాధ్యతలు స్వీకరించటానికి ఇరువురు సిద్ధపడి వుండాలి.

✠ రాబోయే జీవిత భాగస్వామిలో పరిపూర్ణతను ఆశించకు. పరిపూర్ణత అనుభవమును బట్టి వస్తుంది

**బి. ప్రేమ వివాహాలు, స్వీయ ప్రతిపాదనలు**

✠ వివాహం గురించి దేవుడు నీతో మాట్లాడినప్పుడు అనుభవం కలిగిన ఒక సీనియర్ గ్రాడ్యుయేట్/ గ్రాడ్యుయేట్ కుటుంబం/నీ తల్లిదండ్రులకు తెలియజేయాలి.

✠ స్వంతంగా ఒక స్త్రీ పురుషునితో లేక పురుషుడు స్త్రీతో వివాహ సంబంధం గురించి చర్చించటం ప్రమాదకరం. ఈ విషయంలో మీ సాక్ష్యాలను కాపాడుకోవాలి.

✠ ప్రేమ వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్న ఈ దినాలలో వారి మధ్య నివసిస్తున్న మీరు, మిమ్మును మీరు దేవుని వాక్యమును బట్టి భద్రం చేసుకోవాలి. అది చాలా క్లిష్టమైనది. అది దేవుని కృప, ఆయన కాపుదల వలన మరియు నీ విశ్వాసము, కమిట్మెంట్ ద్వారా మాత్రమే సాధ్యము.

✠ ప్రేమించి పెండ్లి చేసుకొనుట ద్వారా నీవు నీ సాక్ష్యాన్ని కోల్పోతావు. రాబోయే తరానికి చెప్పడానికి నీ దగ్గర ఏదీ మిగలదు.

**సి. వివాహంలో ముఖ్యమైన, అంతగా అవసరం లేని విషయాలు**

**ముఖ్యమైనవి**

1. తిరిగి జన్మించియుండాలి. అవిశ్వాసిని వివాహ మాడవద్దని బైబిల్ చాలా స్పష్టంగా చెబుతుంది (2 కొరింథీ 6:14,15)
2. ఒంటరిగా ఉండుట కంటే చెడిన వివాహము చాలా ఘోరమైనది.
3. నీవు కలసిన ప్రతి విశ్వాసిని నీ జీవిత భాగస్వామిగా భావించకూడదు.
4. దేవుని కొరకు ప్రేమ, ఆశ కలిగిన వారై యుండాలి. అంటే, పరిచర్యలో పాల్గొంటూ దర్శనము , పరిచర్య పట్ల ఇష్టము మరియు భారము కలిగి జీవితం పట్ల సరైన అవగాహన వుండాలి.
5. బైబిల్ విలువలు మరియు వినయం కలిగి వుండాలి.

> మీరు ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత, దాని గురించి ప్రార్థించడం ప్రారంభించండి క్వయిట్ టైం కాకుండా, ప్రార్థన చేయడానికి సమయాన్ని వెచ్చించండి.

**ముఖ్యము కానివి**

1. వయస్సు, ఉద్యోగం
2. చర్చి నేపథ్యం, బైబిల్ సిద్ధాంతాలు మరియు ఆధారాలలో ఎక్కువ తేడా ఉండకుండా వుంటే బాగుంటుంది.
3. ఒకే రకమైన పరిచర్య పట్ల భారము కలిగి పాల్గొంటూవుంటే బాగుంటుంది.

**డి. తల్లిదండ్రులను సిద్ధం చేయుట**

సమయం వచ్చినప్పుడల్లా నీ కమిట్మెంట్ గురించి నీ తల్లిదండ్రులకు/మెంటర్లకు చెబుతూ వుండుట మంచిది. అలా చెబుతూ వుంటే తల్లిదండ్రులు మానసికంగా సిద్ధపడతారు (కొంతమంది), చాలా మంది తల్లిదండ్రులు వివాహ విషయంలో మీ అభిప్రాయాలను అంగీకరించరు. ముఖ్యంగా అబ్బాయిల విషయాల్లో ఎందుకని? మీ తల్లిదండ్రులకు గ్రాడ్యుయేట్లను పరిచయము చెయ్యి. వారి మధ్య మంచి ఆత్మీయ అనుబంధం ఉండేట్లు చెయ్యి. వివాహ విషయం నీ ఆలోచనతో మొదలై గ్రాడ్యుయేట్లకు తెలిపి ప్రార్థన అంతా అయిపోయిన తరువాత నీ తల్లిదండ్రులకు చెప్పుట సరికాదు. మొదటినుంచి నీ తల్లిదండ్రులను పాల్గొనేలా చెయ్యాలి. వారు ఇష్టపడినా ఇష్టంగా లేకున్నా వారికి తెలియజేయుట నీ బాధ్యత. వేరే విశ్వాసం నుండి వచ్చిన వారికి తల్లిదండ్రులను ఒప్పించుట చాలా కష్టం. వివాహాని కంటే ముందుగా నీవు క్రీస్తును అంగీకరించిన విషయాన్ని వారికి తెలియజేయి. చాలా మంది విద్యార్థులు వారి రక్షణ విషయాన్ని చాలా గోప్యంగా వుంచుతున్నారు. చాలా సమస్యలు తెచ్చుకుంటున్నారు.

**ఇ. తల్లిదండ్రుల ఒత్తిడి**

- కట్నం – క్రైస్తవ వివాహంలో కట్నం హేయమైనది. తీసుకొనుట పాపం. అది సాంఘిక దురాచారం. చట్టరీత్యా నేరం. అబ్బాయిల తల్లిదండ్రులు మీ చదువుల కోసం పెట్టుబడి పెట్టామంటారు. దానిని కట్నం రూపంలో రాబట్టుకోవటానికి ప్రయత్నిస్తారు. ఇది మన సంస్కృతిలో, క్రైస్తవులలో కూడా బాగా నాటుకు పోయింది.
- మేనరికం– మేనరికం సంబంధాలను చేసుకొనుట వైద్యపరంగా అంగీకారం కాదు.
- కులం, చదువు, పలుకుబడి, సమాజం.
- విశ్వాసిగా పై విషయాలలో తల్లిదండ్రులను నీవు ఎలా ఒప్పించగలవు? ఒప్పుకోకపోతే నీవు ఏమి చేస్తావు? చాలా మంది యవ్వనస్తులు రాజీ పడిపోతున్నారు.
- కొంతమంది యవ్వనస్తులు నిలబడలేక కులం, కట్నం మొదలగు విషయాలలో తల్లిదండ్రులను నొప్పించ కుండా యుఇయస్ఐని విడిచిపెట్టి వివాహం చేసుకొని కొన్ని సంవత్సరముల తరువాత మరల యుఇయస్ఐతో అంటి పెట్టుకుంటున్నారు. అది మంచి సాక్ష్యం కాదు. రేపు నీవు యవ్వనస్తులకు ఏమని సాక్ష్యం చెబుతావు? నేను ఇలా చేశాను మీరు కూడా ఇలా చెయ్యండని వారిని ప్రోత్సహిస్తావా?

**6. వివాహానికి సన్నాహాలు**

- ఒక సమయంలో ఒక ప్రతిపాదనను పరిగణించండి
- 10వ ఫెయిల్/పాస్ అయిన అమ్మాయితో సరిపెట్టు కోవద్దు – మీ ఇంగితజ్ఞానాన్ని ఉపయో గించండి.
- మీరు ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత, దాని గురించి ప్రార్థించడం ప్రారంభించండి క్వయిట్ టైం కాకుండా, ప్రార్థన చేయడానికి సమయాన్ని వెచ్చించండి.
- వ్యక్తితో మాట్లాడడానికి లేదా వ్యక్తిని ఒంటరిగా చూడ టానికి ప్రయత్నించవద్దు
- మీరు మాట్లాడాలనుకుంటే, పెద్దల ముందు చేయండి.
- బాహ్య సౌందర్యం కంటే అంతర్గత సౌందర్యం ముఖ్యం.
- ప్రతిపాదన గురించి మీ తల్లిదండ్రులకు తెలియ జేయండి. మీ నమ్మకాలను స్పష్టంగా తెలియజేయండి.
- దేవుని కోసం వేచి ఉండండి – అద్భుతమైన అనుభవం
- అవును, లేదా అని చెప్పడానికి ఆలస్యం చేయవద్దు – 3 వారాలు కనీసం.
- ఒకసారి మీరు అవును అని చెబితే మీరు మీ మాటకు కట్టుబడి ఉండాలి.

**7. దేవుని చిత్తాన్ని ఎలా కనుగొనాలి**

- ఆధ్యాత్మికంగా మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి.
- మీరు ఒక పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నందున, ఉపవాసం మరియు క్రమం తప్పకుండా ప్రార్థించండి.
- మీ ఉద్దేశ్యాలు, ప్రాధాన్యతలు, కోరికలు, ప్రణాళికలు, ఇష్టాలు, అయిష్టాలను పక్కన పెట్టండి.

- ✠ దేవునిపై విశ్వాసం కలిగి ఉండడంతో పాటు దేవుని స్వరానికి సున్నితంగా ఉండండి.
- ✠ క్రైస్తవ పరిపక్వ కుటుంబం /మెంటార్‌తో దేవుడు మిమ్మల్ని ఎలా నడిపిస్తున్నాడనే దాని గురించి వారితో పంచుకోండి.
- ✠ దేవుడు వివిధ మార్గాల్లో నీతో మాట్లాడతాడు. వాటిల్లో ప్రాముఖ్యమైన మూడు విధానాలు.
  1) దేవుని వాక్యం
  2) అంతర్గత శాంతి
  3) పెద్దవారి మార్గదర్శకత్వం.

దేవుడు మీతో మాట్లాడినట్లయితే, అది ఆయన చిత్తప్రకారంగా అమ్మాయితో మాట్లాడతాడు. కాబట్టి ఇది డబుల్ కన్ఫర్మేషన్.

### 8. నిశ్చితార్థం

- ✠ నిరాడంబరంగా జరుగవలసిన కార్యం. అట్టహాసంగా, వైభోగంగా చెయ్యాల్సిన అవసరం లేదు.



- ✠ పెద్దలు, తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువుల సమక్షంలో దేవుడు మిమ్ములను ఏ విధంగా ప్రపోజల్ విషయంలో నడిపించాడో మీ అనుభవాలను మీ సాక్ష్యాన్ని పంచుకోండి.
- ✠ వివాహ తేదీ, స్థలం, ఖర్చులు చర్చించండి.
- ✠ పెళ్ళికోసం డబ్బు కూడబెట్టుకోవాలి.
- ✠ పెద్దల అనుమతితో ఒకరితోనొకరు ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుకోవచ్చు.

### 9. పెండ్లి కొరకు ఏర్పాట్లు

- ✠ చాలా సాధారణంగా ఉండాలి, ఆడంబరంగా చేసుకుని అప్పుల్లో కూరుకుపోవద్దు.
- ✠ ఖర్చులను ఇరు కుటుంబాలు పంచుకునేటట్లు ముందుగానే మాట్లాడుకోవాలి.
- ✠ బైబిల్ సంబంధం కాని ఆచారాలను వివాహంలో రానియ్య కూడదు.
- ✠ పెండ్లి ఒకరోజు జరిగే కార్యక్రమము. వివాహము జీవితాంతము కలిగియున్న బంధం.
- ✠ పెద్దలు, తల్లిదండ్రుల సలహాలు, ఆలోచనలు తీసుకోవాలి. వివాహ కార్యక్రమంలో తల్లిదండ్రులు, బంధువులు, పెద్దలు చక్కగా పాల్గొనేట్లు చెయ్యండి.
- ✠ వివాహము మీద వ్రాయబడియున్న పుస్తకాలు చదవాలి.

### 10. చర్చించటానికి కొన్ని ప్రశ్నలు

1. వివాహ విషయంలో దేవుని చిత్తం చెయ్యటంలో ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలను చర్చించండి.
2. సీనియర్ గ్రాడ్యుయేట్స్ ప్రపోజల్స్ చూసే విషయాల్లో ఎటువంటి పాత్ర పోషించాలని నీవు అనుకుంటున్నావు
3. మన యంగ్ గ్రాడ్యుయేట్స్కు దేవుని చిత్తాన్ని తెలుసుకోవటం ఎందుకు కష్టంగా వుంటుంది?
4. నీవు నీ అభిప్రాయాలు , విశ్వాసం , వివాహం కోసం తీసుకున్న నిర్ణయాలను నీ తల్లిదండ్రులకు ఏ విధంగా తెలియ జేస్తావు?
5. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వివాహ పద్ధతులలో ఏ మైన మార్పును కోరుకుంటున్నారా?

### ముగింపు

వివాహ విషయాలలో ఈ లోక మర్యాదను అనుసరింపక దేవుని చిత్తమును కనుగొని దానికి లోబడి వివాహం చేసుకొనుట ద్వారా దేవుని మహిమపరచడమే కాకుండా ఇతరులకు మాదిరిని చూపినవారుగా ఉంటారు.


## Bibliography


1. Families in the Plan of God - Beulah Wood
2. Paper presented in AP TRICON - 2017 by Mr. K.Prasada Rao
3. Paper presented in TS TRICON - 2020 by Mr. Sudhir Gaddam


('వివాహము - పూర్వ సలహాలు' ఆర్టికల్‌ను వెస్ట్ తెలంగాణ స్పైకాన్-2022 సెమినార్‌లో ప్రజెంట్ చేశారు.)


**వై.యస్. సునీల్ సుభాస్కర్ & పి. రాజన్ కుసుమ,** వీరు కుటుంబంగా పఠాన్‌చెరు ఇజియఫ్‌లో పాల్గొనుచున్నారు.

# అక్టోబర్‘22 పజిల్ - యూదా (1 అధ్యాయం)



**అడ్డం**

1. ఈ పత్రిక రచయిత తనను తాను ఏమని సంబోధించుకొనుచున్నాడు?
3. మీరు విశ్వసించు ----- దాని మీద మిమ్మును మీరు కట్టుకొనుడి.
6. ప్రధాన దూత ఎవరు?
9. మీకు కనికరమును, సమాధానమును ------- యు విస్తరించును గాక
11. వీరు గాలిచేత ఇటు అటు కొట్టుకొనిపోవు ----- గా ఉన్నారు (కుడి నుండి)
12. యూదా దేనిని గూర్చి వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడైఉన్నాడు.
13. ----- లాగినట్లు కొందరిని రక్షించుడి.
16. పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తం మీరు ------ మిమ్మును వేడుకొనుచున్నాను.
17. ఏలయనగా కొందరు ---- జోరబడియున్నారు.
19. మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషే శరీకమును గూర్చి తర్కించినప్పుడు ----- తెగింపక, ప్రభువు నిన్ను గద్దించును గాక అనెను.
20. అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రం నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు -----తో కొందరిని కరుణించుడి.

**నిలువు**

1. యూదా ఈ పత్రికను ఎవరియందు భద్రము చేయబడి పిలువబడినవారికి రాస్తున్నాడు.
2. ఆదాము మొదలుకొని హనోకు ఎన్నవవాడు (క్రింద నుండి)
3. మిఖాయేలు మోషే శరీరమును గూర్చి ఎవరితో తర్కించెను.
4. మిమ్మును మీరు కట్టుకొనుచు ---- లో ప్రార్థన చేయుడి.
5. ------- మన ప్రభువగు యేసుక్రీస్తు కొరకు కనిపెట్టుడి (క్రింద నుండి)
7. అంత్యకాలమందు తమ భక్తిహీనమైన దురాశల చొప్పున నడుచు పరిహాసకులుందురని ఎవరు చెప్పారు (క్రింద నుండి)
8. సందేహపడు వారి మీద ----- చూపుడి.
10. తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను ఎప్పటి వరకు ఆయన బంధించెను.
14. సొదొమ గొమొఱ్ఱాలు ---- దండన అనుభవించుచు దృష్టాంతముగా ఉంచబడెను (క్రింద నుండి)
15. తన మహిమ ఎదుట ---- తో మిమ్మును నిర్దోషులుగా నిలువబెట్టును.
18. రహస్యముగా జొరబడిన వారికోసం ----- నిరంతరం భద్రము చేయబడియున్నది.

**సునీత రవిబాబు,** గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## Prayer Day



Hayathnagar zone conducted prayer day on 2nd October, 2022

## వార్తలు

దేశీయంగా అభివృద్ధి చేసిన కొత్త తరం మధ్య శ్రేణి బాలిస్టిక్ మిస్సైల్ ‘అగ్ని ప్రైమ్’ ప్రయోగ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరం అబ్దుల్ కలాం దీవిలోని మొబైల్ లాంచర్ నుంచి అక్టోబర్ 21న ఉదయం 9.45 గంటలకు ఈ పరీక్ష చేపట్టినట్లు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) వెల్లడించింది. 1,000 కిలోమీటర్ల నుంచి 2,000 కిలోమీటర్ల దూరం వెళ్లగలిగే ఘన ఇంధనం కలిగిన ఈ మిస్సైల్ తాజా ప్రయోగంలో అన్ని రకాల పరామితులను చేరుకున్నట్లు ప్రకటించింది.

# ప్రార్థనాంశాలు

## అక్టోబర్ 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి – రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్కె. రహమతుల్లా, ఆఫీస్ అసిస్టెంట్: సహో.డి. సాయి, అకౌంటెంట్ : సహో.కె. శ్రీను, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్ : హైదరాబాద్ – సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి – సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ –సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి– సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : వికారాబాద్ – సహో.బి.రామకృష్ణ

**ఏయూ జోన్:** ఇంతవరకు దేవుని కాపుదల, డిటి మంచిగా జరిగినందుకు, బెట్టి రిజల్ట్స్‌ను బట్టి స్తుతించండి.

ఇబియస్, బిబియస్‌లు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, లోకల్ కాంటాక్ట్స్, సిస్టర్ దీప ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** జరిగిన గాస్పల్ ఈవినింగ్, వెస్ట్ డివిజన్ ఇసి, ఫాలోఅప్‌ను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, ఇబియస్ ఆరంభం, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ జీవితం, క్రమంగా యంపిసిలు జరుగునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇంతవరకు దేవుని కాపుదల, విద్యార్థినీలకు ఇసి, విద్యార్థులుకు వన్ డే రిట్రీట్, చైన్ ప్రేయర్స్, మార్నింగ్ ప్రేయర్స్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో దేవుని నడిపింపు, నూతనంగా అంగీకరించిన వారికి ఫాలోఅప్, సువార్త పరిచర్య, బిబియస్, ఇబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగాలు, భవిష్యత్తు, అందరికి మంచి ఆరోగ్యం మరియు భద్రత, గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్, డాక్ట్రిన్స్, డివోషన్స్, ప్రాక్టికల్ టాక్స్ తీసుకొనుటకు సిద్ధపడునట్లు, మార్నింగ్ ప్రేయర్స్, చైన్ ప్రేయర్స్, ప్రేయర్‌వాక్స్, ఉపవాస ప్రార్థనలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** కుటుంబ ప్రార్థనలు క్రమంగా జరుగుతూ అందరూ ఆదరించబడుతున్నందుకు స్తుతించండి.

ఇసికి విద్యార్థుల సిద్ధపాటు, వారి ఫాలోఅప్, అనారోగ్యంతో ఉన్నవారి కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** ఆగస్ట్ 15, 31 తేదిలలో జరిగిన వన్‌డే ఇవాంజలిస్టిక్ రిట్రీట్స్‌ను బట్టి స్తుతించండి.

ఇసిలో అంగీకరించిన వారి ఫాలోఅప్, ఇసిఐఎల్ ఇబియస్ ఆరంభం, విద్యార్థుల పరీక్షలు, ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**మోతినగర్:** ఆగస్ట్ 31న జరిగిన మిని ఇసిని బట్టి స్తుతించండి.

సెప్టెంబర్ 15 నుండి జరుగుతున్న విద్యార్థుల పరీక్షలు, పరీక్షలు రాసిన విద్యార్థుల ఫలితాలు, గ్రాడ్యుయేట్స్, విద్యార్థులు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, ఇజియఫ్, బిబియస్, ఇబియస్ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**ఎల్‌బి నగర్:** కామినేని మెడికల్ హాస్టల్‌లో కాంటాక్ట్స్, బిలీవర్స్ రిట్రీట్‌లో దేవుని నడిపింపు, తట్టి అన్నారంలో ఇబియస్‌లో ఆరంభమైనందుకు స్తుతించండి.

నిరుద్యోగ, అవివాహిత గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు కొరకు, విద్యార్థుల మధ్య పరిచర్య, టెస్టిమోని రిట్రీట్ కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** రెండు జోన్‌లుగా ఏర్పడిన కూకట్‌పల్లి,

ప్రగతినగర్‌లోని పరిచర్య, కుటుంబాలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్‌ను బట్టి స్తుతించండి.

రెండు జోన్‌లలో విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌ల చొరవ, నూతన కమిటీ కొరకు, సిస్టర్ సునీత రామకృష్ణ గారి తండ్రి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**ఓయూ జోన్:** నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల ఏర్పాటు, జరిగిన ఇసిని బట్టి స్తుతించండి.

సీనియర్ అడ్వైజర్ కుటుంబం నియమించ బడుటకు, పీజీ విద్యార్థుల పరీక్షలు, ఫలితాలు, ఔట్ గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**ఖైరతాబాద్:** ఇసికి హాజరైన 8 మంది, క్రమంగా ఇబియస్, ఇజియఫ్ జరుగుతున్నందుకు స్తుతించండి.

సిస్టర్ ప్రియకు ఆపరేషన్‌లో దేవుని సహాయం, ఇసికి హాజరైన వారి ఫాలోఅప్, పరీక్షలు రాసిన వారి ఫలితాల కొరకు ప్రార్థించండి.

**నాచారం:** విద్యార్థినీల బైబిల్ స్టడీస్ ఆరంభమై నందుకు, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ, నూతన విద్యార్థుల కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూహెచ్ జోన్:** జరిగిన మిని యల్‌టికి హాజరైన విద్యార్థులు, క్రమంగా జరుగుతున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్, సిస్టర్ అనీత ప్రకాష్ ఆరోగ్యమును బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్, యంపిసిలు, ఇయర్ ప్లాన్ చక్కగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** బ్రదర్ నాగరాజుకు హైదరాబాద్‌లోనే ఉద్యోగం వచ్చినందుకు, ముగ్గురు ఇసికి హాజరైనందుకు, బ్రదర్ రాజ్‌కుమార్ తల్లికి సర్జరీ మంచిగా జరిగి నందుకు స్తుతించండి.

బ్రదర్ నాగు పిల్లల, బ్రదర్ ప్రవీణ్ తండ్రి ఆరోగ్యం, జోన్‌లోని వివిధ స్థలాల్లో బైబిల్ స్టడీస్ ఆరంభం, అందరి ఆత్మీయ జీవితం, ఇసికి హాజరైన వారి ఫాలోఅప్ కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. పి. ఆనంద్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ - సహో.డి.రాము
స్టాఫ్ :
కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్

**మంచిర్యాల:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్ బైబిల్ స్టడీస్, 2 ఇసిలు మంచిగా జరిగినందుకు, జాన్ (ఎడిసి) కు భుజమునకు రెండు ఆపరేషన్‌లు మంచిగా జరిగినందుకు, స్పైకాన్ వెన్యూ, లోకల్ ఎరేంజ్‌మెంట్స్, కాన్ఫరెన్స్ కమిటీ, జరిగిన ఇసిని బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన వారి ఫాలోఅప్, జాన్, అలెన్ జోసఫ్‌లు త్వరగా కోలుకునేటట్లు, సీనియర్ గ్రాడ్యుయేట్స్ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**నిర్మల్:** సిస్టర్ నళిని దయాకర్‌కు దేవుడనుగ్రహించిన పాపను బట్టి, కొరిటికల్‌లో ఇబియస్ ఆరంభమై నందుకు, బ్రదర్ జీవరత్నం, సిస్టర్ ప్రవీణలకు బెస్ట్ టీచర్స్ అవార్డ్ వచ్చినందుకు, రెండు ఇసిలను నిర్వహించినందుకు స్తుతించండి.

కొరిటికల్‌లో ఇబియస్ ఆరంభం, జరగనున్న ఇసికి ఇసి ఫాలోఅప్, బ్రదర్ సురేష్ కాంపిటేటివ్ పరీక్షల సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**శంకరపల్లి:** జరిగిన గాస్పల్ ఈవినింగ్, నూతనంగా చేర్చబడిన బ్రదర్ సుమన్ ఫ్యామిలీని బట్టి స్తుతించండి.

విద్యార్థినీ విద్యార్థులకు ఇబియస్, ఐబిఎస్ ఆరంభం, బ్రదర్ కరుణ్ మరియు సిస్టర్ శాంతి కుటుంబం, బ్రదర్ పరమేష్ మరియు సిస్టర్ కరుణా కుటుంబం జ్వరం నుండి కోలుకునేటట్లు ప్రార్థించండి.

**ఐఐటి బాసర:** పరిచర్యలో దేవుని నడిపింపు, కాపుదల, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కడుపులో కాన్సర్‌కు కీమోథెరపీ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న బ్రదర్ రామారావు కొరకు, హార్ట్ సర్జరీ కొరకు ఐసియులో ఉన్న బ్రదర్ ఎంఎస్ రాజు తండ్రి వీరయ్య నిమిత్తం, క్యాంపస్‌లో పరిచర్య, విద్యార్థుల గ్యాదరింగ్‌కు ఇబ్బంది తొలుగునట్లు, దసరా సెలవుల్లో క్యాంప్/రిట్రీట్ నిర్వహించునట్లు ప్రార్థించండి.

**గోదావరిఖని:** ఇజియఫ్ రెగ్యులర్‌గా జరుగునట్లు, బ్రదర్ నరాపాల్ కుటుంబం ఇజియఫ్‌కు తిరిగి వస్తున్నందుకు స్తుతించండి.

బైబిల్ స్టడీస్‌కు విద్యార్థులు లభించునట్లు, బిబియస్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థినీల పరిచర్య స్థిరపడునట్లు ప్రార్థించండి.

**కాటారం:** రెండు గాస్పల్ ఇవినింగ్స్‌కు హాజరైన విద్యార్థులు, జరిగిన ఫాలోఅప్, విద్యార్థినీ విద్యార్థులకు ఇబియస్ ఆరంభమైనందుకు స్తుతించండి.

బిబియస్, యంపిసిలు, ఇజియఫ్‌లు క్రమంగా జరుగునట్లు, జరగనున్న కాటారం ఇసి కొరకు, సింగిల్

గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, సిస్టర్ సహాన వివాహం, అశోక్, ప్రశాంత్‌ల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** విద్యార్థినీలు, విద్యార్థులకు సెప్టెంబర్ 9–11 వరకు జరిగిన ఇసి, క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్, యంపిసిలను బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన వారికి ఫాలోఅప్, స్టాఫ్ కుటుంబ ఆరోగ్యం, ప్రయాణాలు, విద్యార్థుల చదువు, ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** జరిగిన గాస్పల్ రిట్రీట్, ఇసికి హాజరైన నూతన విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఇసి ఫాలోఅప్, విద్యార్థుల పరీక్షలు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**అసిఫాబాద్:** జరిగిన గాస్పల్ ప్రోగ్రాం, బ్రదర్ రాజేష్ కుమార్ ఫ్యామిలీ, బ్రదర్ ప్రవీణ్ బాబు, పాస్టర్ జాషువలు ఇజియఫ్‌కు వస్తున్నందుకు స్తుతించండి.

క్రమమైన, అర్థవంతమైన ఇజియఫ్, వివిధ చర్చిల నుండి స్టూడెంట్స్ కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**బెల్లంపల్లి:** ఇసికి హాజరైన విద్యార్థులు, ఇసికి విద్యార్థులను నడిపించడానికి గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ చొరవను బట్టి స్తుతించండి.

ఇసి హాజరైన విద్యార్థులు సుధీర్, కార్తిక్, రాహుల్, లలిత్‌సన్‌ల ఫాలోఅప్, బ్రదర్స్ వినోద్, ప్రేమ్, పాస్టర్ ఆనంద్, బ్రదర్ అప్పారావుల కుటుంబాలు, బ్రదర్స్ రాజేష్ తిమోతిల ఆరోగ్యం, పరిచర్య, ఉద్యోగ బాధ్యతలలో దేవుని నడిపింపు కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్ :
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**సిద్ధిపేట:** గత సంవత్సరంలో దేవుని కాపుదల, నూతన ఇజియఫ్ కమిటీ, నూతన స్టూడెంట్ కాంటాక్ట్స్‌ను దేవుడిచ్చినందుకు స్తుతించండి.

ఇబియస్ ప్రారంభం కొరకు, ఇసి ప్లానింగ్ కొరకు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, డిస్ట్రిక్ ప్రేయర్ కాన్ఫరెన్స్ ప్లానింగ్ కొరకు ప్రార్థించండి.

**గజ్వేల్:** ప్రేయర్ వాక్ జరిగినందుకు, నూతన స్టూడెంట్ కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

ఇబియస్ ప్రారంభం, గాస్పల్ ఇవినింగ్ కొరకు, రెగ్యులర్‌గా ఇజియఫ్ జరుగునట్లు ప్రార్థించండి.

**మెదక్:** నూతన స్టూడెంట్ కాంటాక్ట్ దేవదను గ్రహించినందుకు స్తుతించండి.

ఇజియఫ్ ప్రారంభం, డిస్ట్రిక్ ప్రేయర్ కాన్ఫరెన్స్ ప్లానింగ్, గాస్పల్ ఇవినింగ్ కొరకు ప్రార్థించండి.

**పటాన్‌చెరు:** ఇంతవరకు దేవుని కాపుదల, ఇసి మంచిగా జరిగినందుకు, ఫెలోషిప్ రిట్రీట్‌కు హాజరైన బాయ్స్ (17), గర్ల్స్ (9) ను బట్టి స్తుతించండి.

ఇజియఫ్‌కు, ఉపవాస ప్రార్థనలకు అందరు క్రమంగా హాజరగునట్లు, బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, విద్యార్థులు మౌనధ్యానం క్రమంగా చేసుకొనేటట్లు, పరీక్షల కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** ఇసికి హాజరైన వారిని బట్టి, విద్యార్థినీలకు బిబియస్, ఇబియస్, ఫాలోఅప్స్, దిగ్వల్‌లో ఇబియస్ ఆరంభమైనందుకు, ఎస్సీ హాస్టల్ కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

బాయ్స్‌కు ఇబియస్, బిబియస్‌లు ఆరంభం, సీనియర్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, యంపిసిలు అర్థవంతగా జరుగునట్లు, విద్యార్థినీల ఇబియస్, బిబియస్, ఫాలోఅప్స్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మేడ్చల్:** జరిగిన గాస్పల్ ఈవినింగ్, బిలీవర్స్ రిట్రీట్, బ్రదర్ రాజా మరియు సిస్టర్ సుజాతలకు దేవుడనుగ్రహించిన బాబును బట్టి స్తుతించండి.

జరగనున్న ప్రోగ్రామ్స్, నూతన కాంటాక్స్, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** చక్కగా జరుగుతున్న ఇయర్ ప్లాన్ ప్రోగ్రామ్స్, బిబియస్, ఇబియస్, యంపిసిలు, మార్నింగ్, ఈవినింగ్ ప్రేయర్స్, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

సిస్టర్ శారదాకు థైరాయిడ్ సమస్య నుండి స్వస్థత, బ్రదర్‌అశోక్ మరియు సిస్టర్ పద్మల ఇంటి నిర్మాణం కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్ :
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**హాలియా:** నూతన కాంటాక్ట్ చరణ్‌ను బట్టి స్తుతించండి.

ఈ సం॥ పరిచర్య, పరిచర్య పట్ల దర్శనం కలిగిన విద్యార్థులు, గ్రాడ్యుయేట్ కుటుంబాలను స్థానికంగా

కలిగియుండునట్లు, చరణ్‌కు హోలియాలోని ఐఐటిలో సీట్ వచ్చునట్లు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ జీవితం ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు పరిచర్యలో పాల్గొనే విధంగా దేవుడు సహాయం చేయులాగున, స్ప్రైకాన్ 2022 కు అందరూ సిద్ధపడులాగున, ఇసికి వెళ్లే విద్యార్థులు రక్షించబడులాగున ప్రార్థించండి.

**నల్గొండ:** ఎంజీయూ గాస్పల్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

కజకిస్థాన్ నుండి ఇండియాకు బెట్టి జర్నీ కొరకు, ఎంజీయూ పీజీ విద్యార్థుల పరీక్షలు, వారి ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** జరిగిన గాస్పల్ ఈవినింగ్స్‌ను బట్టి, ఇసికి హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన విద్యార్థుల ఫాలోఅప్ మరియు వారు ప్రభువులో స్థిరపడునట్లు, పరిచర్య బలపరచబడునట్లు, సిస్టర్ కళావతి కాలి ఫాక్చర్ నుండి త్వరగా కోలుకునేటట్లు, గ్రాడ్యుయేట్స్ పిల్లల రక్షణ, బ్రదర్ జోసఫ్ వివాహం, జోయల్, ప్రవీణ్, పాల్ హైడ్‌లకు ఉద్యోగాలు, భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** గాస్పల్ ఈవినింగ్‌కు హాజరైన 60 మంది, అందరికి దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

హాజరైన విద్యార్థులకు ఫాలోఅప్, విద్యార్థినీల పరిచర్య, అర్థవంతంతమైన బిబియస్, ఇబియస్, యంపిసిలు, ఇయు విద్యార్థుల ఆత్మీయ జీవితం, చదువు, స్థానిక విద్యార్థుల లభించునట్లు, ఔట్‌గాన్ విద్యార్థుల భవిష్యత్తు, ఆత్మీయ జీవితం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగాలను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, ఆర్థిక అవసరాలు, పిల్లల చదువు, ఆత్మీయ జీవితం కొరకు, ఇయుర్ ప్లాన్‌ను చక్కగా అమలుపరచునట్లు, సిస్టర్స్ కృప, నర్మద, గ్రేస్, బ్రదర్ వెస్లీ తల్లి శివమ్మల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఖమ్మం - సహో. రవి
వరంగల్ - సహో. రామకృష్ణ
స్టాఫ్ :
వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు

**వరంగల్:** ఇసికి హాజరైన విద్యార్థులు, క్రమంగా జరుగుతున్న బిబియస్, ఇబియస్‌లను బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన వారి ఫాలోఅప్, యంపిసిలు, బిబియస్‌లు, ఇబియస్‌లు క్రమంగా అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల చదువు, ఆరోగ్యం, ఆత్మీయ జీవితం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, వివాహాలు, గ్రాడ్యుయేట్స్ ఫ్యామిలీస్ కొరకు, యునైటెడ్ వరంగల్‌లో ఔట్‌రీచ్ ప్లేసెస్ రీచ్ అవునట్లు ప్రార్థించండి.

**మధిర:** ఇసికి హాజరైన విద్యార్థులు సతీష్, రీనా, కావ్యలను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఫాలోఅప్, నూతన గ్రాడ్యుయేట్ ఫ్యామిలీ వచ్చునట్లు ప్రార్థించండి.

## UNIP CELL PRASING AND PRAYER POINTS

### NEIGHBORS

#### Prasing Points

1. A follow-up meeting was conducted via Zoom.
2. Benjamin completed his Master's degree from MANUU (Urdu University).

#### Prayer Points

1. Bro.Rama Krishna (Kashmir, Staff incharge, Neighbors cell) lost his mother. Pray for the family's comfort.
2. To have regular monthly prayer meetings.
3. To arrange a state-level physical meeting for those thinking about Neighbors.
4. To equip ourselves to encounter Neighbors.
5. To have a state-level FNC committee.
6. Active involvement of MBBs (Muslim Background Believers) among neighbors.
7. To have prayer walks in Neighbors populated colleges and areas.

### FIS/INTERNATIONAL STUDENTS

Envisioning program was conducted on 29th September to raise awareness about ministry among international students. Bro. Zulu took the session.

## ADOPTED STATES

### Jharkhand

#### Praising Points

1. EC camp at Daltenganj was conducted from 13th to 15th August'22.
2. CMOP Dhanbad and ISM was conducted on 19th August'22.
3. ISM Introductory was conducted on 20th August'22.
4. One-day retreat at Gumla was conducted on 28th August'22.
5. ISM and Dhanbad ICEU one-day retreat was conducted on 11th September'22.
6. Follow-up program at Daltenganj was conducted on 5th September'22.
7. Dumka Fellowship retreat was conducted on 11th September'22.
8. Bokaro CMOP was conducted on 16th September'22.
9. Ranchi ICEU DTC was conducted from 16th to 18th September'22.
10. UESI Foundation Day at Dhanbad was conducted on 18th September '22.

#### Prayer Points

1. Leadership training camp to be conducted
2. State Annual conference to be conducted from 22nd to 24th October '22

#### Concern for the State

1. In Jharkhand, we have four regions right now. We have two national staffs and two coordinators. We need three more Hindi and English-speaking coordinators.
2. Urgently, we need an inverter for the student centre and office. The inverter cost is Rs. 26,000.

### Bihar

#### Praising Points

1. Evangelistic efforts done by all three regions.
2. God's provision for the Bihar EGF throughout the year.
3. Effective functioning of the Bihar EC and all regional committees.
4. For God's protection over all graduates, students, and staff.
5. New families recently moved into our focus cities.

#### Prayer Points

1. Need for three coordinators and one staff family.
2. Monthly need finance around 2.5 lakhs.
3. All EUS and EGFs may grow in quality and number.
4. Regular contribution from all EGF and EU cells.
5. To raise local leaders and second line leadership.
6. Effective functioning of all committees.
7. Unreached campuses to be reached.
8. Need of tentmakers and missionary students in focus cities: Bhagalpur, Begusarai, Gaya, Motihari, Muzaffarpur and Darbanga.
9. For a suitable place to buy for the Bihar EGF State office and staff quarters.
10. Bihar's staff team may work with wisdom and faithfulness.



**ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి**

నవంబర్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు అక్టోబర్ 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతోమీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పెను" (యోహాను 8:31-32). సామజిక మాధ్యమం మన జీవితంలో చాలా ఎక్కువ సమయమును తీసుకుటుందని సర్వే ద్వారా తెలుస్తోంది. నెలకు 2.9 బిలియన్ ప్రజలు ఫేసుబుక్, 2.3 బిలియన్ ప్రజలు యూట్యూబ్, 2 బిలియన్ ప్రజలు వాట్సాప్ వాడుతున్నారు. ఒక సాధారణ వ్యక్తి రోజుకి 2 గంటల 24 నిముషాల సమయమును సామజిక మాధ్యమం మీద గడుపుతున్నాడు. 70 సంవత్సరాలు బ్రతికే మనిషి 5.7 సంవత్సరాల సమయమును గడుపుతున్నాడు. డిజిటల్ లైఫ్‌కి చాలా ఎక్కువగానే సమయమును, ధనమును వెచ్చిస్తున్నాం. 70 సంవత్సరాలు బ్రతికే మనిషి కేవలం 6 నెలలు మాత్రమే డివోషనల్ లైఫ్ కలిగి ఉంటున్నాడు. డిజిటల్ లైఫ్ మనకు అవసరమే. ఎన్నో అవకాశాలను తెచ్చింది. అలాగే ఎన్నో నష్టాలను, కష్టాలను కూడా తెస్తుంది. డిజిటల్ లైఫ్‌కి చాలా మంది బానిసలవుతున్నారు. తప్పుడు సమాచారం చాలా వేగంగా వ్యాపిస్తుంది. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమంతో గడిపే వారిలో నిద్రలేమి, ఆరోగ్య సమస్యలు, ఒంటరితనం, నిరాశ లాంటి సమస్యలు కనిపిస్తున్నాయి. మన స్వేచ్ఛను హరించివేస్తున్నాయి. దీనికి వేరుగా దేవునితో గడిపే సమయం, వాక్య ధ్యానం మనకు సత్యమును వెల్లడి చేసి స్వాతంత్రమును నిస్తాయి. "నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని" యేసు చెప్పెను. దేవుడు, మన సమయమును, ధనమును సరైన విధంగా వాడుతూ ఆయనను ఘనపరచునట్లు మనకు సహాయం చేయును గాక. దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్‌లో బ్యాలెన్స్ **'జీరో'** చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరత ఉంది?
**జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బ్యాలెన్స్‌ను **'జీరో'** చేసి, స్టడీ సెంటర్ పనుల నిమిత్తం లేక సెప్టెంబర్ మాసంలో ఉన్న కొరత నిమిత్తం పంపగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. స్టాఫ్ ఇన్సూరెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి
3. మిషన్స్ కాన్ఫరెన్స్‌కు తెలంగాణ రాష్ట్రం నుండి రూ. లక్ష ఇవ్వగలిగిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. గత కొన్ని మాసాల లోటు మొత్తం రూ.1.94 లక్షలు తీర్చబడులాగున
2. స్టడీ సెంటర్‌కు అవసరమైన 'మల్టీ పంక్షన్' ప్రింటర్ నిమిత్తం కావలసిన రూ. 2 లక్షల కొరకు
3. డిసెంబర్ మాసంలో స్టాఫ్‌కు ఇచ్చే క్రిస్మస్ కానుక కొరకు
4. స్టేట్ కౌన్సిల్‌లో తీర్మానించిన రీతిగా, ఆగష్టు నెల నుండి పెరిగిన రాష్ట్ర బడ్జెట్ నెలకు రూ. 9.7 లక్షల కొరకు
5. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా అన్ని ఇజియఫ్స్ కాంట్రిబ్యూషన్ పెంచులాగున

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు



సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 9.7 Lacs. | | | |
|---|---|---|---|
| Sep-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 7,47,682.00 | Field Staff Salary | 3,31,839.50 |
| Staff Support | 13,000.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,60,737.00 |
| Contribution Towards Deficit | 1,20,300.00 | Office Staff Salaries | 61,114.38 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 39,533.00 |
| | | Staff LIC | 63,364.00 |
| Current Deficit | 1,94,819.85 | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Gratuity Fund | 16,022.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Staff Training(National) | 30,000.00 |
| | | MUT | 12,000.00 |
| | | Repairs & Maintenance | 10,757.44 |
| | | Previous Deficit | 2,88,434.53 |
| **Total** | **10,75,801.85** | **Total** | **10,75,801.85** |
| **OTHER FUNDS** | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 1,94,570.00 | UESI | 1,94,570.00 |

# బయటకు రా!

ఓ అన్న, ఓ తమ్ముడు బయటకు రా!

ఎన్నాళ్ళు రహస్యంగా జీవిస్తావ్
ఇంకా ఎన్నిరోజులు చీకటిలోనే ఈదుతావ్
ఇదిగో ఈ దినమే నీ జీవితమునకు వెలుగు దినం...
రా... మహోఘనుడగు మహోన్నతుని చాటున నివసించుటకు
రా... సర్వోన్నతుడగు సర్వశక్తుని నీడను దాగుటకు

ఎన్నాళ్ళు పాపపు ఉచ్చుల్లో జీవిస్తావ్
ఇంకా ఎన్ని రోజులు లోకంలో ఉన్నవాటిని ఆశ్రయిస్తావ్
ఇదిగో ఈ దినమే నీ జీవితఖైదునకు ఆశ్రయం...
రా... చీకటి ఉచ్చుల్లో నుండి విడిపించే విమోచకుని చెంతకు
రా... తన రెక్కల క్రింద ఆశ్రయం ఇచ్చే రక్షకుని చెంతకు

ఎన్నాళ్ళు దూరంగా ఉంటావ్
ఇంకా ఎన్నిరోజులు అవమానకరంగా ప్రాకులాడతావ్
ఇదిగో ఈ దినమే నీ మేల్కొలుపునకు సమయం...
రా... కల్మషం లేని కౌగిటిలో సుఖం పొందుటకు
రా... అపాయం రాకుండా కాపాడే సంరక్షకుని యొద్దకు

ఇంకా ఎన్ని రోజులు ఆయన జాడను విడిచి తిరుగుతావ్
రా... నిన్ను అక్కున చేర్చుకొనే ప్రేమా మయుని చెంతకు
రా... నిన్ను ఉన్నతంగా ఉంచే ఉన్నతుని యొద్దకు
రా... నిన్ను బలపరిచే బలవంతుని చెంతకు
రా... శ్రమలలో నీకు తోడుండే పభువు యొద్దకు

ఇంకా ఎన్ని రోజులు ప్రభువు దగ్గరకు రాకుండా బ్రతుకుతావ్
రా... నిత్యుడగు తండ్రితో సంబంధం కలిగి ఉండుటకు
రా... పవిత్రుడగు ప్రభువుతో సహవాసంలో జీవించుటకు
రా... నీతో (వాక్యంతో) మాట్లాడాలని ఇష్టపడే
ప్రభువులకు ప్రభువును, రాజులకు రాజైన ప్రభువు పాదాల చెంతకు...



– జోసఫ్, దిల్‌సుఖ్‌నగర్

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation Only)